## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:217 | బుధవారం మార్చి 04, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## ఒక్క రోజే రూ.7వేల కోట్లు:
### ఇరాన్‌తో యుద్ధానికి అమెరికా లెక్క ఇది..!

అమెరికా-ఇరాన్ మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న శత్రుత్వం గతవారం నుంచి మరింత ముదిరింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు చెలరేగాయి.
ఈ ఉద్రిక్తతలు నానాటికీ మరింత తీవ్రంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

పేజి 2లో ▶



## హోర్ముజ్ జలసంధి వద్ద ట్రాఫిక్ జామ్..

# 700లకు పైగా ట్యాంకర్లు అక్కడే..!



ప్రపంచ చమురు రవాణాకు జీవనాడి లాంటి హోర్ముజ్ జలసంధిలో ఇప్పుడు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ జలసంధిని మూసివేశామని, నౌకలు వస్తే నిప్పు పెడతామని ఇరాన్ హెచ్చరించడం ఆందోళనలు రేకెత్తిస్తోంది. ఈ పరిణామాలతో హోర్ముజ్ మార్గంలో 700లకు పైగా ట్యాంకర్లు నిలిచిపోయాయి. వీటిలో అత్యధికం చమురు నౌకలే. దీంతో ఇంధన రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ ప్రభావం చమురు ధరల పై పడుతోంది.

మారిటైమ్ అనలిటిక్ సంస్థలు విండ్‌వర్డ్, కెప్లర్ డేటా ప్రకారం.. హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు అధికారిక ప్రకటనలేవీ రాలేదు. కానీ, ఇరాన్ హెచ్చరికలతో ఈ మార్గంలో నౌకల రాకపోకలు దాదాపు స్తంభించాయి. మార్చి 1న 2.8 మిలియన్ బ్యారెళ్లతో కేవలం మూడు ట్యాంకర్లు మాత్రమే హోర్ముజ్‌ను దాటాయి. 2026 ప్రారంభం నుంచి ఈ మార్గంలో ఇప్పటివరకు రోజుకు సగటున 19.8 మిలియన్ బ్యారెళ్ల చమురు రవాణా జరిగింది. దీన్నిబట్టి చూస్తే.. ప్రస్తుతం చమురు రవాణా 86శాతం మేర తగ్గింది. పేజి 2లో ▶

## ఇజ్రాయెల్‌లో అమెరికన్ల భద్రతకు గ్యారంటీ ఇవ్వలేం..: ఎంబసీ పోస్ట్

ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ మధ్య ఘర్షణలు తీవ్రరూపం దాల్చుతున్నాయి . ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. అక్కడున్న తమ పౌరులను ఉద్దేశించి జెరుసలెంలోని అమెరికా రాయబార కార్యాలయం కీలక పోస్టు పెట్టింది.

తదుపరి నోటీసు వచ్చేవరకు యూఎస్ ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు అక్కడే ఉండాలని ఆదేశించింది.

"ఈ క్లిష్ట సమయంలో ఇజ్రాయెల్‌లో ఉంటున్న అమెరికన్లను తరలించడం లేక వారికి సహాయం చేసే పరిస్థితిలో ఎంబసీ లేదు" అని వెల్లడించింది. ఈజిప్టులోకి వెళ్లడానికి ఉపయోగించే టాబా బోర్డర్ క్రాసింగ్ వద్దకు చేరుకునేందుకు ఇజ్రాయెల్ రవాణా సదుపాయాలను ఏర్పాటుచేసింది. అక్కడకు వెళ్లాలంటే ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని ఎంబసీ వెల్లడించింది. అయితే ఆ దేశం నుంచి బయటకు వచ్చేందుకు ఆ మార్గాన్ని ఎంచుకోవాలా..? వద్దా..? అనేదానిపై ఎలాంటి సూచనలు చేయలేమని తెలిపింది. అయినా ఆ మార్గంలోనే వెళ్లాలనుకుంటే.. భద్రతకు మాత్రం ఎలాంటి గ్యారంటీ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## పశ్చిమాసియా ఘర్షణలు..

### ముగ్గురు భారతీయులు మృతి

పశ్చిమాసియా ఘర్షణల్లో ఇప్పటివరకు భారతదేశానికి చెందిన ముగ్గురు నావికులు మృతి చెందినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ వెల్లడించింది.



మిగతాది 2లో

# ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్ధిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సచివాలయంలో కలెక్టర్లతో సీఎం సమావేశమయ్యారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. " గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలి" అని సీఎం అన్నారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, సీఎస్, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.



# మానవ--వన్యప్రాణి
## సహజీవనానికి 'హనుమాన్' ప్రాజెక్టు

- వన్యప్రాణి సంఘర్షణల నివారణే లక్ష్యం
- మంగళగిరిలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభం
- ప్రాణనష్ట పరిహారం రూ.10 లక్షలకు పెంపు
- రాష్ట్రవ్యాప్తంగా 100 ప్రత్యేక వాహనాల ఏర్పాటు
- శాస్త్రీయ సాంకేతికతతో వన్యజీవుల సంరక్షణ
- సత్వర స్పందన కోసం 23 రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్
- అటవీ శాఖలో వినూత్న మార్పులకు శ్రీకారం



2లో..

# బీసీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఏపీ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ
- ఉద్యోగుల ఐక్యతే సమాజ అభివృద్ధికి పునాది
- భవన నిర్మాణం కోసం భూమి కేటాయించాలని వినతి
- యువతకు మార్గనిర్దేశనం చేయాలని పల్లా పిలుపు
- నిబద్ధత, సేవాభావంతో పని చేసి ఆదర్శంగా నిలవాలి

ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీడీపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ రావు అమరావతిలో ఆవిష్కరించారు.



2లో..

## కవిత ధర్నా..
### అదుపులోకి తీసుకున్న పోలీసులు



2 లో

## తెలంగాణలో అప్పు చేయకుండా పూటగడవని స్థితి

ఖజానా ఖాళీ పేరుతో
హామీలకు ఎగనామం
ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం
విడుదల చేయాలి




2 లో

# కాచినపల్లి గ్రామపంచాయతీ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్3**

మహబూబాబాద్ జిల్లా

బయ్యారం మండల

కాచినపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామం కిష్టాపురం మాజీ వార్డ్ నెంబర్ పర్శక రాజు హోలీ పండుగ సందర్భంగా తెలుగు వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఇంద్ర ధనుస్సులో ఉన్న రంగులన్నీ నేల పైకి వచ్చే రంగుల పండుగ హోలీ అందరి జీవితాల్లో సంతోషాలని తీసుకురావాలని కోరుకుంటున్నాను మీకు మీ కుటుంబ సభ్యులకు హోలీ కొరరు అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

# ఘనంగా హోలీ పండుగ



**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, మార్చి 4, మెదక్ జిల్లా:**

గజగట్లపల్లి గ్రామంలోహోలీ పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో యువత పాల్గొని ఆనందంగా హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.హోలీ పండుగ హిందూ సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం కలిగినది. ప్రహ్లాదుడు భక్తి, హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి కలిగిన విజయాన్ని సూచించే ఈ పండుగ, సత్యం--ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తాయనే సందేశాన్ని ఇస్తుంది. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే హోలీ, మనుషుల మధ్య భేదాలను తొలగించి స్నేహం, ప్రేమ, ఐక్యతను పెంపొందించే సామాజిక పండుగగా భావిస్తారు.

# ప్రపంచాన్ని తుపాకీతో బెదిరించి...

వారు ఎప్పుడూ నేర్చుకోరు, ఎప్పటికీ మారరు. ఒక సార్వభౌమిక దేశాన్ని దుర్బలం చేసేందుకు కలహశీల అమెరికా అధ్యక్షుడు ఒకరు మరోసారి విధ్వంసక దాడులకు పూనుకున్నారు. తన చర్యను సమర్థించుకునేందుకు పచ్చి అబద్ధాలు, సత్యదూర వాదనలు ప్రచారం చేస్తున్నారు. ఆ దౌర్జన్యాన్ని ముందస్తుగా సంకల్పించారు, ఆ దుష్ట సంకల్పం ప్రపంచానికి వెల్లడి కాకుండా మోసపూరిత శాంతి చర్చల తంతు జరిపారు. సంయమనం వహించాలన్న మిత్రదేశాల సలహాను పాటించలేదు. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ న్యాయ నియమాలు, ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేశారు, మరోసారి ఆ సార్వభౌమిక దేశంపై అత్యాధునిక విధ్వంసక ఆయుధాలతో విరుచుకుపడ్డారు.

గతంలో వలే ఇప్పుడు కూడా అమెరికా దౌర్జన్య చర్య ఫలితం ఊహించలేనిదేమీ కాదు: ఇరాన్‌కు వ్యతిరేకంగా విస్తృతస్థాయిలో మళ్లీ ప్రారంభమైన అమెరికా--ఇజ్రాయెల్ దాడి మహా విధ్వంసంతో అల్లకల్లోలాన్ని సృష్టించింది. పరిస్థితులను ఇంకా భయానకం చేస్తోంది, అంతర్జాతీయ చమురు విపణి కుదేలయిపోతోంది. టెహ్రాన్ పాలకుల మద్దతు ఉన్న హెజ్బొల్లా, హౌతీ సాయుధ బృందాలు రంగంలోకి దిగడంతో కొత్త విద్వేషాలు రగుల్కొంటాయి, ఉగ్రవాద ప్రతీకారాలు విజృంభిస్తాయి. పాశ్చాత్య ప్రపంచ విరోధులు మాత్రమే పరమానందం పొందుతారు. సార్థక ఫలితాలు ఏవైనా సమకూరుతాయా? అసాధ్యం. అఫ్ఘానిస్థాన్, ఇరాక్‌లలో అమెరికా నేతృత్వాన పాశ్చాత్య దేశాల జోక్యపు చేదు ఫలితమే ఇప్పుడూ ఇరాన్‌లో చూడబోతున్నాం.అఫ్ఘాన్, ఇరాక్‌లలో జోక్యాలు క్షమించరానివి! ఆ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోనేలేదు. ప్రపంచాన్ని తుపాకీతో బెదిరించి తాను నిర్దేశించినట్టు నడిచేలా చేయగలనని 21వ శతాబ్ది ప్రజలు ఎన్నుకున్న అమెరికా అధ్యక్షుడు ఒకరు విశ్వసించడం విస్మయకరం! నైతిక వివేచన పూర్తిగా కొరవడిన నిర్ణయ ఫలితమే ఇరాన్‌పై దాడి. జార్జి బుష్ హయాంలో 2003లో ఇరాక్ దురాక్రమణ, ఇప్పుడు ఇరాన్‌పై భీకర దాడులు రెండూ ఒకే విధమైనవి. ఇతర దేశాలలో అమెరికా జోక్యాలు-- వియత్నాంలోనూ, 1953లో సీఐఏ ఆధ్వర్యంలో జరిగిన పాలన మార్పు రెండూ అంతిమంగా విఫలమయ్యాయి. ఆ వైఫల్యాలకు అమెరికా భారీ మూల్యమే చెల్లించవలసి వచ్చింది. విదేశాలలో అమెరికా జోక్యం చేసుకోవడాన్ని నివారిస్తానని ట్రంప్ వాగ్దానం చేశారు. అది కల్తీలేని బొంకుమాట. ప్రపంచ దేశాలతో అమెరికా సంబంధాల తీరుతెన్నులను ట్రంప్ మార్చివేయగలరని విశ్వసిస్తున్నవారు 1945 అనంతరం సామ్రాజ్యవాద దురహంకారంతో అది పాల్పడిన నీతిబాహ్య చర్యలను ఓసారి సమీక్షించండి.

# మానవ--వన్యప్రాణి

## సహజీవనానికి 'హనుమాన్' ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి

**మంగళగిరి, మార్చి 03 (సదా మీకోసం) :**

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవ--వన్యప్రాణి సంఘర్షణలను తగ్గించే లక్ష్యంతో రూపొందించిన 'హనుమాన్' ప్రాజెక్టును ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మంగళగిరి ఏపీఎస్పీ గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభించారు. సంఘర్షణను కాన్ఫ్లిక్ట్ నుంచి కో-లివింగ్ వైపు మలచడమే ఈ పథకం ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. చిత్తూరు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం వంటి జిల్లాల్లో ఏనుగులు, ఇతర వన్యప్రాణుల వల్ల కలిగే పంట, ప్రాణ నష్టాలను శాస్త్రీయంగా పరిష్కరించేందుకు ఈ ప్రాజెక్టు ఉపకరిస్తుందని తెలిపారు. అటవీ శాఖతో పాటు పంచాయతీరాజ్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల సమన్వయంతో ఇది అమలు అవుతుందని వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా 93 రాపిడ్ రెస్పాన్స్ వాహనాలు, 7 వైల్డ్ లైఫ్ అంబులెన్సులు, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, బైరూట్లలో 4 రెస్క్యూ సెంటర్లు ఏర్పాటు చేశారు. వన్యప్రాణుల దాడిలో మృతి చెందిన వారికి ఇచ్చే ఎక్స్ గ్రేషియాను రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచినట్లు, గాయపడిన వారికి రూ.2 లక్షలు చెల్లిస్తామని వెల్లడించారు. నష్టపరిహారాన్ని 24 గంటల్లోనే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, కర్ణాటక సహకారంతో కుంకీ ఏనుగులను వినియోగిస్తున్నామని తెలిపారు. ఏఐ ఆధారిత ముందస్తు హెచ్చరిక వ్యవస్థ, కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీ శాఖ అధిపతి పీవీ చలపతిరావు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అమరావతిలో సొసైటీ భవన నిర్మాణం కోసం 30 సెంట్లు భూమి కేటాయించాలని ప్రతినిధులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఉద్యోగులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. సమాజ సమగ్రాభివృద్ధికి ఐక్యత, క్రమశిక్షణ, పరస్పర సహకారం అవసరమని సూచించారు.

యువతకు మార్గనిర్దేశనం చేస్తూ విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సేవల్లో ఉన్న యాదవ ఉద్యోగులు పారదర్శకత, నిజాయితీ, సేవాభావంతో పనిచేస్తే సామాజిక గౌరవం పెరుగుతుందని తెలిపారు. సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ప్రతిభా పురస్కారాలు నిర్వహించి కొత్త తరం ఉద్యోగులను ప్రోత్సహించాలని సూచించారు. బీసీల అభ్యున్నతి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దామినబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి కావేటి రమేష్ యాదవ్, సెక్రటేరియట్ ఉద్యోగులు అప్పారావు, రాఘవరావు, వివిధ శాఖల ఉద్యోగులు షణ్ముఖ రావు, భాస్కర్, రజనీకాంత్, లక్ష్మణ కుమార్, రమేశ్, రామకృష్ణ, ఈశ్వర్ పాల్గొన్నారు.

# కవిత ధర్నా..

## అదుపులోకి తీసుకున్న పోలీసులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపించడం లేదా? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలిస్తుండగా.. జాగృతి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది.

అంతకుముందు మూసి నది పక్కన నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌పై కవిత ఆరోపణలు చేశారు. మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు కదిలేది లేదని స్పష్టం చేశారు. మూసీని ఆనుకుని భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. పేదల ఇళ్లు కూలుస్తూ రియల్ ఎస్టేట్‌వెంచర్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు.

# తెలంగాణలో అప్పు

## చేయకుండా పూటగడవని స్థితి

మొదటిపేజీ తరువాయి

అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు.ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల

కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బడ్జెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్(÷ూం÷ూఅఎ) పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు.

# హోర్ముజ్ జలసంధి వద్ద ట్రాఫిక్ జామ్..

## 700లకు పైగా ట్యాంకర్లు అక్కడే..!

మొదటిపేజీ తరువాయి

ఇక, మార్చి 2వ తేదీ ఉదయం కేవలం ఒక చిన్న ట్యాంకర్, కార్గోషిప్ మాత్రమే ఈ జలసంధి మీదుగా ప్రయాణించాయి. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధికి అటూఇటూ 706 ఇరాన్ కాకుండా ఇతర దేశాల ట్యాంకర్లు నిలిచిపోయినట్లు విండ్‌వర్డ్, కెప్లెర్ డేటాతో వెల్లడైంది. వీటిల్లో 334 చమురు రవాణా నౌకలే కావడం గమనార్హం. మిగిలినవి ఇతర కార్గో నౌకలు. ఇక గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోనూ కొన్ని నౌకలు నిలిచిపోయాయి.

### యుద్ధమక్కడ.. నష్టమిక్కడ

హోర్ముజ్ మార్గంలో రోజులతరబడి రవాణా నిలిచిపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జలసంధి మార్గంలో ట్యాంకర్ల రద్దీ పెరగడం, డెలివరీలు ఆలస్యమవడం వంటి కారణాలు చమురు కొరతకు దారితీసే అవకాశం ఉంది. ఇప్పటికే గల్ఫ్ జలాల్లోకి వెళ్లే నౌకలకు బీమా ప్రక్రియను చాలా కంపెనీలు కఠినతరం చేశాయి. అటు హోర్ముజ్ మార్గంలో ప్రయాణించే నౌకల ప్రీమియంలు కూడా పెరుగుతున్నాయి. ఇవన్నీ కలిసి చమురు ధరలపై ప్రభావం చూపించే అవకాశం ఉంది.

### భారత్‌పై ప్రభావమెంత..?

తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో ఆసియా, ఐరోపాలోని కొన్ని రిఫైనరీలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాయి. యూఎస్ గల్ఫ్ కోస్ట్, పశ్చిమ ఆఫ్రికా, బ్రెజిల్, రష్యా నుంచి చమురు కొనుగోళ్ల వైపు దృష్టిపెట్టాయి. అయితే, భారత్, చైనా మాత్రం ముడి చమురు దిగుమతుల కోసం హోర్ముజ్ మార్గం పైనే అధికంగా ఆధారపడుతున్నాయి.

మన దేశ అవసరాలకు తగిన ఎల్‌పీజీలో 80-85శాతం దిగుమతుల రూపంలోనే లభిస్తోంది. ఇందులో అత్యధికం గల్ఫ్ ఉత్పత్తిదారుల నుంచి హోర్ముజ్ జలసంధి మార్గంలోనే వస్తోంది. ప్రస్తుతం మన వద్ద ఉన్న ఎల్‌పీజీ నిల్వలు రెండు వారాలు మాత్రమే సరిపోతాయని ఇండస్ట్రీ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక, ఈ మార్గం నుంచి రోజుకు సగటున 2.5 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతి అవుతోంది. మన దేశ మొత్తం దిగుమతుల్లో ఇది 50 శాతానికి సమానం. ఈ సరఫరా నిలిచినా, మన నిల్వలు 60 రోజుల వరకు సరిపోతాయి. అందువల్ల, ప్రస్తుతానికి భారత్‌పై పెద్ద ప్రభావం లేకపోయినప్పటికీ.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు సుదీర్ఘంగా కొనసాగితే మాత్రం ఇబ్బందులు తప్పవని నిపుణులు పేర్కొంటున్నారు.

ఈ మార్గం నిరవధికంగా మూతపడితే భారత్ తక్షణం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. దేశీయ సరఫరాను రక్షించేందుకు మన దేశ పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై ఆంక్షలు విధించే అవకాశం ఉన్నట్లు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ రాలేదు. ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, అవసరమైన చర్యలు చేపడతామని కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు.

### భగ్గుమంటున్న ధరలు..

తాజా పరిణామాలు చమురు మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర వరుసగా మూడోరోజు పెరిగి దాదాపు 80 డాలర్లుగా ఉంది. యూరోపియన్ గ్యాస్ ధర 40శాతానికి పైగా పెరిగింది. సౌదీ అరేబియాలోని అతిపెద్ద రిఫైనరీల్లో ఒకటైన రాస్ తనురా చమురుశుద్ధి కేంద్రంపై ఇరాన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఈ రిఫైనరీని తాత్కాలికంగా మూసివేశారు. సాధారణంగా ఇక్కడ రోజుకు 5.5 లక్షల బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. ప్రపంచ మార్కెట్‌లో సౌదీ చమురు వాటాలో ఇది దాదాపు 16 శాతానికి సమానం. ఇది కూడా చమురు ధరల పెరుగుదలకు కారణమవుతోంది.

# పశ్చిమాసియా ఘర్షణలు..

మొదటిపేజీ తరువాయి

ఒమన్ తీర ప్రాంతాల్లో ఉన్న పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడు ల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో షిప్ ఆపరేటర్లకు అడ్వైజరీ జారీ చేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్, హోర్ముజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను గమనిస్తున్నామని పేర్కొంది. ఆయా ప్రాంతాల్లో క్షిపణి, డ్రోన్ కార్యకలాపాలకు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. షిప్ ఆపరేటర్ల భద్రతను కచ్చితంగా దృష్టిలోఉంచుకోవాలని.. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. తాజా నివేదికల ప్రకారం.. భారత జెండా ఉన్న నౌకలను బంధించినట్లు ఎటువంటి సమాచారం రాలేదని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రక్షించిన సిబ్బందిని స్వదేశానికి రప్పించడానికి ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నందున పర్షియన్ గల్ఫ్ సమీపంలో చిక్కుకొన్న భారతీయ నావికులకు తక్షణ సాయం అందించడానికి.. వారిని భారత్‌కు తరలించడానికి ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని (ఒబఅషఎ =వంజూశీఅంవ ుఆఎ) ఏర్పాటుచేసినట్లు తెలిపారు. యుద్ధం వల్ల ప్రభావితులైన భారత నావికులతో ఈ బృందంలోని అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతారన్నారు. నావికుల కుటుంబాలు, షిప్పింగ్ కంపెనీలు, ట్రేడ్ యూనియన్లు, విదేశాలలో ఉన్న భారతీయ మిషన్లు, సంబంధిత పోర్ట్ అధికారులతోనూ ఈ బృందం సమన్వయం చేసుకుంటుందన్నారు.

# ఒక్క రోజే రూ.7వేల కోట్లు:

## ఇరాన్‌తో యుద్ధానికి అమెరికా లెక్క ఇది..!

మొదటిపేజీ తరువాయి

### ఒక్క రోజే రూ.7వేల కోట్ల వ్యయం..

'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇప్పటివరకు వందల సంఖ్యలో లక్ష్యాలపై దాడులు చేశామని, టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను ధ్వంసం చేశామని యూఎస్ (ఖూూ) మిలిటరీ వెల్లడించింది. గగనతల, భూతల, సముద్ర దాడుల కోసం దాదాపు 20కి పైగా ఆయుధ వ్యవస్థలను అమెరికా వినియోగిస్తోంది. అయితే, ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నందున.. ఈ ఘర్షణలకు అమెరికా వెచ్చించే ఖర్చెంతో ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే. కానీ, 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైన తర్వాత తొలి 24 గంటల్లో అగ్రరాజ్యం దాదాపు 779 మిలియన్ డాలర్లను (భారత కరెన్సీలో దాదాపు రూ.7వేల కోట్లు) ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడుతున్నాయి.

ఇదికాకుండా.. దాడులకు ముందే పలు యుద్ధ విమానాలు, నౌకలు, సైనిక బలగాలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. ఇందుకోసం అదనంగా మరో 630 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.5,700 కోట్లకు పైమాటే) వెచ్చించి ఉండొచ్చని రక్షణరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ గణాంకాల ప్రకారం.. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి యుద్ధ విమాన వాహకనౌకను నిర్వహించాలంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.59 కోట్లు) చొప్పున ఖర్చవుతుందట.

### ఆయుధాలనూ కోల్పోతూ..

ఇవిగాక, యుద్ధంలో ధ్వంసమైన ఆయుధ పరికరాల నష్టం అదనపు భారమే. ఈ ఘర్షణల సమయంలో కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఫ్రెండ్లీ ఫైర్ (పొరపాటుగా జరిపిన కాల్పుల్లో)లో భాగంగానే అవి కూలినట్లు అగ్రరాజ్యం చెబుతున్నా.. ఆర్థిక స్థిరత్వం, సాంకేతికతపరంగా ఇది ఆందోళనకర అంశమే. "ఖర్చు పరంగా చూస్తే అమెరికాకు పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే అగ్రరాజ్య రక్షణ బడ్జెట్ ప్రస్తుతం ట్రిలియన్ డాలర్ల పైనే ఉంది. ఇప్పుడు దానిని 1.5 ట్రిలియన్ డాలర్ల వరకూ పెంచే అవకాశం ఉంది. కానీ, సమస్య ఏంటంటే ఘర్షణల్లో అమెరికా ఆయుధాలను కోల్పోవడమే. ఉద్రిక్తతలు నిరవధికంగా కొనసాగితే క్షిపణులను అడ్డుకునే వ్యవస్థలు పనిచేయడం కష్టం.

# ప్రజలకు నోటీస్ లు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రభుత్వం నేనున్నాను అంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 4**

కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మాజీ కార్పొరేటర్ సబిహా గోసుద్దీన్ తో కలసి పర్వత నగర్ ప్రజల పిలుపు మేరకు పర్వత నగర్ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్వత్ నగర్ 1007 సర్వే నంబర్ లో ఎంతో కాలం కిందట ప్రభుత్వ అనుమతులతో ఇళ్లు నిర్మించుకున్న వారిని కొందరు వ్యక్తులు కోర్టు ఉత్తర్వుల పేరుతో నోటీసులు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు ఎవరు భయపడొద్దని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



భరోసా ఇచ్చారు పేద ప్రజల ఇళ్లను లాక్కోవడం, పేదల ఇళ్లను ఏదో ఒక కారణం చెప్పి కూల్చివేయడం ఈ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. పర్వత్ నగర్ లో స్థలాలను గుంజుకునేందుకు కొందరు చేస్తున్న కుట్రలకు ఎవరు భయాందోళనకు గురికావద్దని సూచించారు. పర్వత్ నగర్ వాసుల సమాచారంతో మంగళవారం ఉదయం స్థానిక మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి స్థానికంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వారి ఆందోళనను వ్యక్త పరిచారు. ఇంటి నెంబర్లు, ప్రాపర్టీ ట్యాక్స్ లు, విద్యుత్, మంచినీటి కనెక్షన్లు, ప్రభుత్వ అనుమతి పత్రాలు వంటివి అన్ని ఉన్నా కూడా కోర్టు ఆర్డర్ పేరుతో భయాందోళనకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎవరూ కూడా ఆందోళనకు గురికావద్దని ఏమ్మెల్యే భరోసా ఇచ్చారు..

# హౌసింగ్ శాఖ -- 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక

## త్వరలో ప్రజాప్రతినిధుల సమక్షంలో భారీ స్థాయిలో గృహప్రవేశాలు

**ఎల్కతుర్తి మార్చి 03 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పేదల గృహ కలను సాకారం చేయడం, గృహ నిర్మాణాలను వేగవంతం చేయడం గ్రామాలను గుడిసెలు లేని ప్రాంతాలుగా మార్చడం లక్ష్యంగా ఈ ప్రణాళిక రూపొందించబడింది. 1) గృహప్రవేశాలు (మాస్ హౌస్ వార్మింగ్ / మువ్-ఇన్ డ్రైవ్స్ ఉగాది సందర్భంగా 50,000 ఇళ్లలో మే నెలలో మరో 50,000 ఇళ్లలో గృహప్రవేశాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతిపాదించారు. ఇళ్లను సమయానికి పూర్తి చేసేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించడమే కాకుండా, స్వయం సహాయక సంఘాలు ద్వారా అవసరమైన ఆర్థిక సహాయాన్ని కల్పించనున్నారు. ప్రజాప్రతినిధుల సమక్షంలో భారీ స్థాయిలో గృహప్రవేశాలు నిర్వహించి, విస్తృత ప్రచారం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించనున్నారు. 2) 2బిహెచ్కే ఇళ్ల



కేటాయింపు ఆక్యుపెన్సీనిర్మాణ దశలో ఉన్న ఇళ్లతో సహా అన్ని 2బిహెచ్కే ఇళ్ల కేటాయింపును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందు బాటులో ఉన్న మిగులు నిధులను లెక్కించి లబ్ధిదారులకు సమాచారం అందించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసు కోనున్నారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సౌకర్యాలను పూర్తిచేసి నివాసానికి అనుకూల వాతావరణాన్ని కల్పించనున్నారు. 3) గుడిసెలు లేకుండా గ్రామం గడ్డి, ప్లాస్టిక్ షీట్ గుడిసెలు మరియు బలహీన నివాసాల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి వారికి గృహాలు మంజూరు చేయ నున్నారు. ఇంకా ప్రారంభం కాని ఇళ్లను గుర్తించి కొత్తగా అర్హులైన పేదలకు మంజూరు చేసే చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో ఎస్ హెచ్ జె ఎస్ ద్వారా ఆర్థిక సహాయాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. 4) ధరల నియంత్రణ (నిర్మాణ సామగ్రి ట కార్మిక వ్యయ స్థిరీకరణ)నిర్మాణ సామగ్రి మరియు కార్మిక రేట్ల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మేస్త్రీలను డెమో ఇళ్ల పర్యటనకు పంపించి తక్కువ వ్యయంతో నిర్మించిన ఆదర్శ ఇళ్లను చూపించనున్నారు. ఇటుక తయారీ, సెంటరింగ్ యూనిట్లు, షియర్ వాల్ యూనిట్లను ఎస్ హెచ్ జి సభ్యులకు మంజూరు చేసి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచ నున్నారు. కొత్త ఇసుక బజార్లు ఏర్పాటు చేసి మన ఇసుక వాహనం పద్ధతిని అమలు చేయనున్నారు. ధరల నియంత్రణ కమిటీ సమావేశాలు నిర్వహించి నిర్మాణ సామగ్రి మరియు మేస్త్రీల రేట్లను స్థిరపరచేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా పేదలకు గృహ భద్రత కల్పించడంతో పాటు గ్రామాల సమగ్రాభివృద్ధికి దోహ దపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# హోలీ వేడుకలు ఘనంగా -- ఎల్కతుర్తి మండల కేంద్రం రంగురంగుల హరివిల్లు

**ఎల్కతుర్తి, మార్చి 03 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నా--పెద్ద తేడా లేకుండా ప్రజలు ఆనందోత్సాహాలతో పాల్గొని ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని ప్రధాన వీధులు, కాలనీలు రంగుల హరివిల్లులా మారాయి. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ హోలీ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హోలీ పండుగ



స్నేహభావం, సోదరభావానికి ప్రతీక అని, కక్షలు--విరోధాలు మరిచి అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. యువత డీజే సంగీతం మధ్య ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. చిన్నారులు రంగుల పిచికారీలతో ఆడుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎక్కడ చూసినా రంగుల సందడి నెలకొనగా, ప్రజలు అందరి జీవితాలు ఎప్పుడూ



రంగులమయంగా, సుఖ శాంతులతో నిండాలి అని ఆకాంక్షించారు. పోలీసులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. మొత్తంగా ఎల్కతుర్తిలో హోలీ వేడుకలు శాంతియుతంగా, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

# కోర్ట్ కేసు గా మారిన ఆర్థిక వివాదం, మధ్యవర్తిత్వంతో సుఖాంతం :

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చ్ 3**

మహబూబాబాద్ జిల్లా

డోర్నకల్ టౌన్ కు చెందిన మాదా శ్రీనివాస్ రావు, ఖమ్మం కి చెందిన మారావత్ కిరణ్ పరిచయస్థులు . ఈ పరిచయం లో తన వ్యాపార అభివృద్ధి కోసం మారావత్ కిరణ్ మాదా శ్రీనివాస్ రావు వద్ద 2018 వ సంవత్సరంలో 10 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అయితే అనుకున్న విధంగా సమయానికి అప్పు తిరిగి చెల్లించకపోవడంతో మాదా శ్రీనివాస్ రావు డబ్బు కోసం లీగల్ నోటీసు లు పంపించాడు. దీంతో జులై 2020 లో మారావత్ కిరణ్ 10 లక్షల రూపాయలకు



గాను యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా చెక్ ఇచ్చి, వడ్డీ కొంత కాలం తర్వాత చెల్లిస్తానని ప్రమాణం చేశాడు. అయితే ఖాతాలో తగినంత నిల్వ లేకపోవడంతో చెక్కు చెల్లింపబడలేదు. దీంతో మాదా శ్రీనివాస్ రావు, మరావత్ కిరణ్ పై మహబూబాబాద్ క్రిమినల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఏ . కృష్ణతేజ్ ఈ వివాదాన్ని మధ్య వర్తిత్వ కేంద్రానికి పంపించారు. మధ్య వర్తిత్వ కేంద్రంలోని శిక్షణ పొందిన న్యాయవాది వై చెన్న మల్లా రెడ్డి ఇరు పక్షాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, పరస్పర అవగాహన కల్పించారు. అవగాహన ద్వారా అంగీకారం కుదరటంతో కిరణ్ మొత్తం ఐదు లక్షల యాభై వేల రూపాయలను శ్రీనివాస్ కు చెల్లించాడు. దీంతో మధ్యవర్తిత్వం ద్వారా కోర్ట్ లో పెండింగ్ లో ఉన్న వివాదం సుఖాంతం అయ్యింది స్నేహితులు మళ్లీ ఒక్కటయ్యారు. మధ్యవర్తిత్వ కార్యక్రమంలో ఫిర్యాదుదారి న్యాయవాది ఎం సత్య నారాయణ పాల్గొన్నారు.

# ఐదేళ్ల విజయయాత్ర శ్రీవిజ్ఞాన్ స్కూల్లో ఘన వేడుకలు...

## స్థానిక గుట్టమాల్లారం శ్రీవిజ్ఞాన్ స్కూల్...

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

శ్రీవిజ్ఞాన్ స్కూల్ స్థాపించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో " పంచమ వార్షికోత్సవ" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. జయశ్రీ హాజరై విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు సంప్రదాయ విలువలతో కూడిన విద్య అవసరమని తెలిపారు.సీనియర్ అడ్వకేట్ కందిమల్ల నరసింహారావు మాట్లాడుతూ, విద్యార్థుల ఆసక్తులను గుర్తించి ఆ రంగంలో ప్రోత్సహించాలని సూచించారు.ఈ



సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సబ్బిడి సాంబశివరెడ్డి మాట్లాడుతూ, శ్రీవిజ్ఞాన్ స్కూల్ లక్ష్యం విజ్ఞానార్జన మాత్రమే గాని ధనార్జన కాదని తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో మండలంలో అగ్రగామిగా నిలుస్తున్నామని




చెప్పారు.కార్యక్రమంలో పుచ్చకాయల శంకర్ , లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మీరా హుస్సేన్ ,ప్రోగ్రాం ఆర్గనైజర్ రోహిత ,ప్రిన్సిపాల్ రత్నకుమార్, దుర్గాదేవి, ధనలక్ష్మి, సాజిదా, కిషోర్, ప్రసాదరెడ్డి, సత్యం మరియు డాన్స్ మాస్టర్ సోమేశ్, సాయి, శశి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 4-5జానసముద్రం తాడ్వాయి మండల ప్రతినిధి దుబాసి సుధాకర్





## కాల్వపల్లి లో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం జేసీబీ ని అడ్డుకున్న పోడు రైతులు

ఈ రోజు ఉదయం 10.00 గంటలకు కాల్వపల్లి గ్రామంలో సింగారం బీట్ దుద్దేకులపల్లి రేంజ్ పోడు భూములలో ఫారెస్టు అధికారులు బీట్ ఆఫీసర్ రెంజి ఆపిసర్ మరియు 13 మంది ఫారెస్ట్ అధికారులతో వచ్చి 2001 నుండి దాదాపు 25 సంవత్సరాల నుండి పోడు భూమి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు వచ్చి జేసీబీ తో పొక్కలు తీస్తూ కల్వలు కొడుతూ పంటలు ఉన్న చూడకుండా దౌర్జన్యంగా అక్కడికి వచ్చిన పోడు రైతులు వచ్చి అడ్డుకుంటే అక్రమ కేసులు పెడుతాం అంటూ బెదిరిస్తున్నారు ఈ క్రమంలో కల్వపల్లి గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులు మధ్య ఘర్షణ జరిగింది ఈ క్రమంలో విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి ఆదివాసీ సేన ములుగు జిల్లా కన్వీనర్ ఆలం శ్రీను గారు మాట్లాడుతూ మేము సాగు చేస్తున్న భూములలో ఎలా మొక్కలు నటుతారు అటవీ హక్కులు చట్టం ప్రకారం సాగు చేసిన భూములను వదిలేసి కొత్త సాగు చేసిన భూములలో ఆలోచన చేయండి ఈ విధంగా చేస్తే చట్టం విరుద్ధంగా అని అన్నాడు ఏ అధికారులనై చట్టం అనుగుణం గా పనిని చేయాలి అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ కొప్పుల కార్తిక్ తాటి గంగమ్మ రమేష్ పెద్ద మనసి చీమల రాజు గౌతమ్ భద్ర హిడ్మా రవి నరేష్ శ్రీను మహిళా సంఘాలు లక్ష్మీ మంజుల సమ్మక్క సారక్క నాగక్క లు తదితరులు పాల్గోన్నారు

# గ్రామాల్లో వైభవంగా కాముని దహనం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక





**జనసముద్రం న్యూస్, మార్చ్ 03 పెద్దవీడు**

షాబాద్ మండల పరిధిలోని పెద్దవీడు గ్రామంలో హోలీ పండుగను పురస్కరించుకుని కాముని దహనం (కామదహనం) వేడుకను ప్రజలు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ కావడంతో, అర్ధరాత్రి వేళ గ్రామ లో ఏర్పాటు చేసిన కాముని దిష్టిబొమ్మలను గ్రామస్తులందరూ కలిసి దహనం చేశారు. గ్రామంలోని యువకులు, పెద్దలు ఒకచోట చేరి కట్టెలు, ఎండుటాకులతో పెద్ద ఎత్తున కాముని సెగను సిద్ధం చేశారు. పురాతన సంప్రదాయం ప్రకారం మంటల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, 'హోలీ.. హోలీ..' అంటూ కేరింతలు కొట్టారు. పంటలు బాగా పండాలని, గ్రామంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కోరికలకు ప్రతీక అయిన 'మన్మథుడిని' శివుడు తన మూడవ కంటితో భస్మం చేసిన ఘట్టాన్ని స్మరించుకుంటూ, మనలోని చెడు ఆలోచనలను త్యజించడమే ఈ వేడుక ముఖ్య ఉద్దేశమని పెద్దలు వివరించారు. దహనం అనంతరం ఆ మంటల నుంచి వచ్చిన భస్మాన్ని నుదుట ధరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, సామాజిక ఐక్యతను నింపింది. రేపు ఉదయం ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వసంతోత్సవం (హోలీ) జరుపుకోవడానికి యువత సిద్ధమైంది.

# వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు అందజేత.

**జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

దుమ్ముగూడెం మండలం కొత్త దంతెనం గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి మాధవి కి గుండెలో మూడు హోల్స్ మూసుకుపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తక్షణమే గుండె ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు .దానికి గాను సుమారు 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తల్లి తండ్రి



కోల్పోయిన ఆమె నిస్సహాయక స్థితిలో హాస్పటల్లో ఉన్నారని తెలుసుకొని మల్లెల మడుగు గ్రామపంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి చొరవతో సర్పంచ్ ,ఉప సర్పంచ్, వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు కలిసి పదివేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు!

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 03**

ఈరోజు రంగుల పండుగ హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని, మల్కాజిగిరి నియోజకవర్గంలోని రాజస్థాన్ సమాజ్ వారు ఏర్పాటు చేసిన హోలీ సంబరాలలో పాల్గొనడం జరిగింది. ఎంతో ఉత్సాహంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు అందరిలోనూ కొత్త వెలుగులను నింపాయి. ఇతర రాజస్థాన్ సమాజ్ ప్రముఖులు, సభ్యులు ఈ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.?"రంగుల ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని, ఆరోగ్యాన్ని నింపాలని కోరుకుంటున్నాను." అంటూ మాజీ కార్పొరేటర్



జగదీష్ గౌడ్ తెలిపారు ?ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు తమ సతీసమేతంగా విచ్చేసి సందడి చేశారు?పుక్ రాజ్ చౌదరి ?నారాయణ్ చౌదరి ?కిషోర్ చౌదరి ?ఎన్ ఆర్ చౌదరి ?సొరుక్ చౌదరి ?ప్రకాష్ చౌదరి మరియు తదితరులు పాల్గొన్నారు

## డిపిఆర్ఓ గారు నమస్కారం ఇప్పుడు పంపించిన ప్రెస్ నోటు ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన విద్యార్థులకు సంబంధించింది దయచేసి ఖమ్మం జిల్లా ప్రెస్ గ్రూపులో కూడా సెండ్ చేయగలరని మనవి

### ఉమ్మడి ఖమ్మం జిల్లా లకు చెందిన గిరిజన విద్యార్థి, విద్యార్థినుల నుండి దరఖాస్తులు ఆహ్వానించిన పి ఓ ఐ టి డి ఎ అధికారి బి .రాహుల్



జన సముద్రం న్యూస్ మార్చి 3 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా

2026 - 27 విద్యా సంవత్సరంనకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న (2) మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని( బాలురు) 40--సీట్లు, కచనపల్లి (బాలికలు) 40--సీట్లు మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి, హైదరాబాదు నందు 05 తరగతి ఇంగ్లీష్ మీడియం నందు(బాలురు--10 సీట్లు, బాలికలు--10 సీట్లు) భర్తీ చేయుటకు కొత్త ప్రవేశాలకు మరియు గత సంవత్సరమునకు చెందిన ఖాళీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ స్కూల్ నందు (24) మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి హైదరాబాదు నందు (11) మొత్తం (35) సీట్లు నింపుటకు తగు క్రీడలను ఎంపికల కొరకు భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ప్రవేశములకు ఎంపిక జిల్లా స్థాయి నందు ఈనెల 16 మార్చి నుండి 18 మార్చి వరకు మరియు తుది ఎంపికలు ఐటీడీఏ (ఉమ్మడి జిల్లా) స్థాయిలో 28 మార్చ్ నుండి 30 మార్చ్ వరకు జరుగునని అన్నారు. కావున 05వ తరగతి నందు ప్రవేశం కొరకు 31- 8-2026 నాటికి 9 నుండి 11 సంవత్సరంల వయసు(పుట్టిన తేదీ 01-09-2015 నుండి 31-08-2017 మధ్యలో జనన తేదీ ఉన్నవారు) మరియు తగు ధ్రువీకరణ పత్రములు(విద్యార్థి ఆధార్ కార్డు, నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్, కులము, ఆదాయ ధృవీకరణ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటో-02) కలిగిన ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు వారి దరఖాస్తులు 03-03-26 నుండి 14-03-26 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు మరియు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి నందు సమర్పించి ఎంపిక కొరకు జిల్లా స్థాయిలో ఎంపికల కొరకు ఈనెల 16 నుండి 18 వరకు జరుగు ఎంపికలలో హాజరుకావాలని ఆయన అన్నారు. అలాగే ఈ నెల 28 నుండి 30 తేదీలలో జరిగే తుది ఎంపికలు బ్యాటరీ టెస్ట్ (9 అంశముల) కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి నందు మరియు భద్రాద్రి జిల్లా విద్యార్థులు వారి నివాస ప్రాంతమునకు దగ్గర ఉన్న ఏదైనా మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని మరియు కచనపల్లిల నందు హాజరు కావాలని, ఇట్టి తొలి ఎంపికల నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి ఎంపికల కొరకు తదుపరి సమాచారం కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి, ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని, భద్రాద్రి జిల్లాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆయన అన్నారు. కావున సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇట్టి విషయాన్ని గమనించి, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికులకు హాజరు అగునట్లు చూడాలని ఆయన అన్నారు.

## హైడ్రా ఆధ్వర్యంలో పూర్వ వైభవం వచ్చిన నల్లచెరువు బండి రమేష్

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 4



కూకట్పల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన నీటి సౌధం ఒకప్పుడు గ్రామానికి తాగునీరు అందించి వ్యవసాయానికి. పాడిపంటలకు జీవాధారమైన నల్ల చెరువు గడిచిన దశాబ్ద కాలంలో పూర్తిగా మురికి నీరు డ్రైనేజ్ నీరు బురద ఇంకా చెత్తతో నిండిపోయింది. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు అలాగే మరుగున పడిన నీటి వనరులను శుద్ధి చేసి పర్యావరణాన్ని కాపాడేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా కూకట్పల్లి నల్ల చెరువును హైడ్రా ఆధ్వర్యంలో పూర్తిగా శుద్ధి చేసి ఆ చెరువుకు పూర్వ వైభవం తెచ్చి చెరువు చుట్టూ పార్కు ఇంకా వాకింగ్ ట్రాక్ నిర్మాణాల ఏర్పాటు చేసిన సందర్భంగా కూకట్పల్లి గ్రామ ప్రజలతో నల్ల చెరువుకు వ్యాయామం మరియు వాకింగ్ కోసం వచ్చిన స్థానిక ప్రజలతో మాట్లాడిన కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్. ఈ సందర్భంగా స్థానికులు ఆయనతో వారి అనుభవాలను పంచుకుంటూ రేవంత్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో లేని విధంగా అద్భుతమైన పాలనా సంస్కరణలు తెచ్చి ప్రజలకు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని. నల్ల చెరువును ఇంత సుందరంగా అద్భుతంగా ఊహించని విధంగా బాగు చేస్తారని అనుకోలేదు అంటూ వారు ప్రభుత్వానికి బండి రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఆశ్చర్యకరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మన కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఒఃషి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా హోలీ పండుగ

జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 4



కూకట్పల్లి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో హోలీ పండుగను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు, విద్యార్థులు మరియు ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందంగా హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పండుగ హిందూ సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం కలిగినది. ప్రహ్లాదుడు భక్తి, హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి కలిగిన విజయాన్ని సూచించే ఈ పండుగ, సత్యం--ధర్మం ఎల్లప్పుడూ గెలుస్తాయనే సందేశాన్ని ఇస్తుంది. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే హోలీ, మనుషుల మధ్య భేదాలను తొలగించి స్నేహం, ప్రేమ, ఐక్యతను పెంపొందించే సామాజిక పండుగగా భావిస్తారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్ మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. "యువశక్తి దేశశక్తి" అనే నినాదంతో విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో ముందుండాలని సూచించారు. స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన చెప్పినట్లుగా "ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్నిబోధత" (లేచి నిలబడి, లక్ష్యం సాధించే వరకు ఆగవద్దు) యువత ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక బలం, సద్గుణాలు కలిగిన యువతే బలమైన భారతాన్ని నిర్మించగలదని వారు తెలిపారు. హోలీని పర్యావరణానికి అనుకూలంగా, సురక్షితంగా జరుపుకోవాలని, సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని మరియు నీటి వృథాను నివారించాలని ఏబీవీపీ యూనిట్ విద్యార్థులకు సూచించింది. ఈ కార్యక్రమంలో ఎబివిపి కార్యకర్తలు విశ్వవిద్యాలయ విద్యార్థులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ చొరవతో పూర్తైన పనులు సంగొది పరమేష్ కుమార్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 03



ఈటెల రాజేందర్ సహకారంతో, సంగొది పరమేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అభివృద్ధి పనులకు సంబంధించి అమ్ముగూడా ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి ?అమ్ముగూడా ఎస్సీ స్మశాన వాటికలో అత్యాధునిక మౌలిక వసతులు: ఈటెల రాజేందర్ వారి చొరవతో పూర్తైన పనులు ?అమ్ముగూడా, యాప్రాల్: స్థానిక ఎస్సీ స్మశాన వాటికలో గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల కొరతను దృష్టిలో ఉంచుకుని, బిజెపి సీనియర్ నేత శ్రీ ఈటెల రాజేందర్ ప్రత్యేక సహకారంతో మరియు మార్గదర్శకత్వంలో అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ?ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా, స్మశాన వాటికకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మహిళలకు మరియు పురుషులకు ప్రత్యేకంగా అత్యాధునిక టాయిలెట్ (శౌచాలయ) సౌకర్యాలను నిర్మించడం జరిగింది. స్మశాన వాటికలో ఇలాంటి కనీస వసతులు కల్పించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ?ఈ సందర్భంగా అమ్ముగూడా యాప్రాల్ ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంగొది పరమేష్ కుమార్ మాట్లాడుతూ.. "చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యలను ఈటెల రాజేందర్ వారి దృష్టికి తీసుకెళ్లగానే వారు సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించారని" తెలిపారు. ప్రత్యేకించి మహిళలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక టాయిలెట్స్ నిర్మించడం ఒక మంచి పరిణామమని ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కమిటీ సభ్యులు మరియు స్థానిక దళిత సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ అభివృద్ధి పనుల పట్ల స్థానిక ప్రజలు ఈటెల రాజేందర్ కు మరియు పరమేష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో కమర్షియల్ టాక్స్ సీనియర్ ఇన్స్పెక్టర్ మృతి,,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 3:



మంచిర్యాల కమర్షియల్ టాక్స్ సీనియర్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అల పూరి, అనురాగ్, ఆదివారం రోజున ఇందారం ఎక్స్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందినట్లు జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ తెలిపారు, జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ మాట్లాడుతూ కమర్షియల్ టాక్స్ సీనియర్ ఇన్స్పెక్టర్ మంచిర్యాల గా విధులు నిర్వహిస్తున్న అల పూరి అనురాగ్, వయస్సు (35) సంవత్సరాలు, తన విధి నిర్వహణలో భాగంగా ఇందారం ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం రోజున విధులు నిర్వహిస్తున్న సందర్భంగా, అర్ధరాత్రి 9:30 నిమిషాలకు ఇందారం వైపు నుండి వేగంగా దూసుకుని వచ్చిన కారు, , ఢీకొనడంతో తలకు బలమైన గాయాలై మృతి చెందినట్లు, కారు నడిపిన వ్యక్తి అనుపం కుమార్ అని, ఢీకొట్టిన కారు నెంబర్ యూ 09జూ9677, అని, మృతుని తల్లి అల పూరి మమత, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు, మృతునికి వివాహమై భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు,

## దత్తాత్రేయ కాలనీ పేస్ 2 అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా గెలుపొందిన భాస్కర్ నీ సన్మానించిన మాజీ కార్పొరేటర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 4



శంషిగూడ డివిజన్ పరిధిలోని దత్తాత్రయ కాలనీ ఫేస్ 2 లో జరిగిన కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా గెలుపొందిన ఎ. భాస్కర్ కాలనీ వాసులతో కలిసి శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ ని, డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడుకి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ కమిటీ ని ఏర్పాటుచేసుకుని కార్యవర్గ సభ్యులందరు సమిష్టిగా కలిసి పనిచేస్తూ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జగదీష్, నిరంజన్ గౌడ్, సత్యనారాయణ, రాంచందర్, ప్రభాకర్, వేణు, పల్లి రాజు, సాంబశివరావు, దాస్, వాసు, శ్రీను, ఎం డి. జాహిరుద్దీన్, వెంకటస్వామి, కుమార్, సంతోష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు!

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 03



ఈరోజు రంగుల పండుగ హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని,మల్కాజిగిరి నియోజకవర్గంలోని రాజస్థాన్ సమాజ్ వారు ఏర్పాటు చేసిన హోలీ సంబరాలలో పాల్గొనడం జరిగింది. ఎంతో ఉత్సాహంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు అందరిలోనూ కొత్త వెలుగులను నింపాయి. ఇతర రాజస్థాన్ సమాజ్ ప్రముఖులు, సభ్యులు ఈ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు."రంగుల ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని, ఆరోగ్యాన్ని నింపాలని కోరుకుంటున్నాను." అంటూ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు తమ సతీసమేతంగా విచ్చేసి సందడి చేశారు పుక్ రాజ్ చౌదరి నారాయణ్ చౌదరి కిషోర్ చౌదరి ఎన్ ఆర్ చౌదరి సౌరుక్ చౌదరి ప్రకాష్ చౌదరి మరియు తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ తో మర్యాదపూర్వక భేటీ అయినా సంగొది పరమేష్ కుమార్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మార్చ్ 03



ఈరోజు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ టి. విజయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ వారిని కలిసి పలు కీలక అంశాలపై చర్చించడం జరిగింది. అమ్ముగూడా యాప్రాల్ ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సంఘోభి పరమేష్ కుమార్ మాట్లాడుతూ.......స్మశానవాటికల అభివృద్ధి అమ్ముగూడ మరియు యాప్రాల్ హిందూ ఎస్ సి స్మశానవాటికలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ప్రత్యేకంగా వివరించాము. స్థానిక సమస్యలు: మన పరిధిలోని ఇతర అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాము. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, స్మశానవాటికల ఆధునీకరణకు ప్రాధాన్యత ఇస్తామని మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా పాల్గొన్నారు.

## పదో తరగతి స్నేహితుని కుటుంబానికి చేయూత,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 3:



ఇందారం గురుకుల పాఠశాల లో 2004 -2005 సంవత్సరం పదవ తరగతి చదువుకున్న స్నేహితులు, తమతో పాటు చదువుకున్న స్నేహితుడు సల్లూరి రాజు, తల్లికి బెస్ట్ క్యాన్సర్ రావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడని తెలియడంతో వెంటనే స్నేహితులు అందరూ కలిసి ఆపదలో ఉన్న మిత్రుని ఆదుకోవాలని ఉద్దేశంతో భీమారం మండలంలోని ధర్మారంలో గల స్నేహితుని ఇంటికి చేరుకొని స్నేహితుని తల్లిని పరామర్శించి, ధైర్యం కోల్పోవద్దని మేమందరం అండగా ఉంటామని, 14000, వేల రూపాయలు, 25 కేజీల బియ్యాన్ని అందజేసి స్నేహం యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు, సల్లూరి రాజు మాట్లాడుతూ నా స్నేహితులందరూ కష్టకాలంలో మేము ఉన్నాము, అనే యొక్క బలమైన భరోసా నాకు అందించినట్టు, నా స్నేహితులందరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అన్నారు

# రేవంత్ రెడ్డి మార్క్ 'దోపిడీ పాలన'లో కుప్పకూలిన విద్యా వ్యవస్థ.. బంకర్ బెడ్ల కొనుగోలులో 100 కోట్ల కుంభకోణం:

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ సంచలన ఆరోపణలు**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న పరిపాలనా వైఫల్యాలను, విద్యాశాఖలో జరుగుతున్న భారీ అవినీతిని ఆధారాలతో సహా ఎండగట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ ఆయన బీఆర్ఎస్ పార్టీ తరపున హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఒకే ప్రశ్నాపత్రం - ఉస్మానియా వర్సిటీ చరిత్రలో చీకటి రోజు**

ఉస్మానియా యూనివర్సిటీలో పరీక్షల నిర్వహణ తీరుపై శ్రవణ్ విస్మయం వ్యక్తం చేశారు."ఫిబ్రవరి 25న జరిగిన 5 ఏళ్ల లా కోర్సు పరీక్షకు, ఫిబ్రవరి 27న జరిగిన 3 ఏళ్ల లా కోర్సు (హానర్స్) పరీక్షకు ఒకే ప్రశ్నాపత్రాన్ని ఇచ్చి అధికారులు బరితెగించారు. సిలబస్ అంశాలు దగ్గరగా ఉన్నప్పటికీ, రెండు వేర్వేరు కోర్సులకు ఒకే పేపర్ ఇవ్వడం విద్యార్థుల మేధస్సును అవమానించడమే. రెండు రోజుల ముందే పరీక్ష జరిగిన పేపర్ మళ్ళీ రావడం వెనుక ఉన్న నిర్లక్ష్యానికి బాధ్యులెవరు? కనీసం ఒక క్వశ్చన్ పేపర్ కూడా సరిగ్గా సెట్ చేయలేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏం పాలిస్తుంది?" అని ఆయన నిలదీశారు.




**బంకర్ బెడ్ల కొనుగోలులో ?100 కోట్ల కుంభకోణం**

విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిపై శ్రవణ్ ఘాటు విమర్శలు చేశారు. "గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల కోసం కొనుగోలు చేసే బంకర్ బెడ్ల విషయంలో భారీ దోపిడీ జరిగింది. మార్కెట్ ధర ప్రకారం ?60 కోట్లకు రావాల్సిన బెడ్లను, ప్రభుత్వం ?160 కోట్లకు కొనుగోలు చేసింది. అంటే అక్షరాలా ?100 కోట్ల ప్రజాధనం పక్కదారి పట్టింది. గుజరాత్ వంటి రాష్ట్రాల్లో బ్లాక్ లిస్ట్‌లో ఉన్న కంపెనీలకు తెలంగాణలో ఒకేషనల్ ఎడ్యుకేషన్ టెండర్లు కట్టబెట్టడం వెనుక ఉన్న చీకటి ఒప్పందాలను బయటపెట్టాలి" అని డిమాండ్ చేశారు.

**విద్యా కమిషన్ నివేదిక - పేద విద్యార్థులపై దాడి**

ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ నివేదికపై ఆయన మండిపడ్డారు. "తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్టు తప్పుల తడకగా ఉంది. ఎంతోమంది పేద విద్యార్థులకు అండగా నిలిచే గురుకులాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను రద్దు చేయాలని సిఫార్సు చేయడం దారుణం.ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ?10,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. కేసీఆర్ గారు ప్రతిష్టాత్మకంగా తెచ్చిన అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ను ఈ ప్రభుత్వం అటకెక్కించింది. గతంలో ఉస్మానియాకు కేటాయించిన ?1000 కోట్లు ఏమయ్యాయో సమాధానం చెప్పాలి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.బుల్డోజర్ రాజకీయం - వినాశకర పాలనరాష్ట్రంలో సామాన్యుల ఇళ్లను కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు."ఖమ్మం వెలుగుమట్లలో పేదల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేసి వారిని రోడ్డున పడేశారు. శారదా పీఠం భూముల విషయంలో హరీష్ రావు గారు వెళ్లగానే కక్షపూరితంగా నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకున్నార ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలను టీ-హబ్ (౦-౮బ౨) లో పెడతామని చెప్పి, విమర్శలు రావడంతో వెనక్కి తగ్గడం ఈ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలకు నిదర్శనం. రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా మార్చారు."

**ముగింపు వ్యాఖ్యలు:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకావడం లేదని, కేవలం 'దోపిడీ' మాత్రమే తెలుసని శ్రవణ్ విమర్శించారు. "మీకు పాలన చేతకాకపోతే దిగిపోండి. విద్యాశాఖను కనీసం చదువుకున్న, బాధ్యత గల వ్యక్తులకు అప్పగించండి" అని హితవు పలికారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా పరాచకాలు ఆపి, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన హెచ్చరించారు.

# కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి సూచనలు, ఆదేశాలు...

99 రోజుల కార్యక్రమాల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములను చేయాలని వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలి.. వారి విధులు, బాధ్యతలకు సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు ప్రింటెడ్ మెటీరియల్ వారికి అందించాలని వివరించారు సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి. వ్యవసాయ పంప్ సెట్లకు బదులు సోలార్ పంప్ సెట్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి.. సోలార్ మోటార్లతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఇళ్లపైన సోలార్ ప్లాంట్లు అమర్చుకోవడం.. సోలార్ విద్యుత్ వాడుకోవటం తో పాటు గ్రిడ్ కు కనెక్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయంపై అన్ని గ్రామాల్లో విద్యుత్ శాఖ అవగాహన కల్పించాలని గ్రామ, వార్డు సభల్లో నూతనంగా ఇచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలి. వాటితో గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి కలిగిన లబ్ధిని ప్రజలకు వెల్లడించాల ని తెలిపారు రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వ మెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఇతర స్థానిక వైద్య సంస్థలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలకే రిఫర్ చేయాలి.. మెడికల్ కళాశాలల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, వైద్య విద్యార్థులు, వైద్యులు, ప్రొఫెసర్లు ఉన్నారు.. వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ప్రభుత్వ పథకం లబ్ధిదారుల ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నైజేషన్) చేపట్టాలి.. అర్హులకు కచ్చితంగా లబ్ధి



జరగాలి. అదే సమయంలో అనర్హులు లబ్ధిపొందకూడదు. ఆసరా పింఛన్లలో ముఖ గుర్తింపు చేపట్టడంతో 3 లక్షల మంది అనర్హుల పేర్లు తొలగించగలిగాం.. సాంకేతికతను సరిగా వినియోగించుకోకపోవడంతోనే ఇంత పెద్ద సంఖ్యలో అనుచిత లబ్ధి పొందారని రవాణా శాఖ డాటా ఆన్‌లైన్ పూర్తి చేయాలి. పాఠశాలలు బస్సులు, ఇతర వాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలు సక్రమంగా నిర్వహించాలి. ఆర్టీసీ బస్సు డ్రైవర్లతో పాటు లారీలు, ఇతర సరకు రవాణా వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలి. ఎక్కువ సంఖ్యలో డ్రైవర్లు కలుసుకునే చోట్లనే ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి పరీక్షలు నిర్వహించాల ని అన్నారు రహదారులపై భారీ స్థాయిలో గుంతలు, ప్రమాదం జరిగే స్థలాల వివరాలు తెలుసుకునేందుకు వాట్సాప్ నెంబర్ ను రవాణా శాఖ ఇవ్వాలి. ఆ నంబర్‌కు వచ్చే సమాచారం ఆధారంగా అక్కడ మరమ్మతులు చేపట్టడం, ఇతర జాగ్రత్తలు తీసుకోవడం చేయాలని ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ సర్వీసు రోడ్ల వెంట భారీగా చెత్త, ఇతర నిర్మాణ వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. వ్యర్థాలను తీసుకువచ్చే వాహనాలను పట్టుకొని జరిమానాలు విధించాలి. కేసులు పెట్టాలి. ఓ ఆర్ ఆర్ ఏజెన్సీని బాధ్యులను చేయాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించాలి. పిల్లలకు పోషకాహారం అందాలి. అందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి. మూడు కార్పొరేషన్లతో పాటు నగరాలు, పట్టణాల్లోని వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, బాయ్స్, గరల్స్ హాస్టళ్ల వివరాలు నమోదు చేసుకోవాలి. ఆయా హాస్టళ్ల ఏర్పాటుకు అనుమతులు, వాటిపై పర్యవేక్షణ ఉండాలి. వాటి యాజమాన్యాలకు జవాబుదారీతనం ఉండాల ని అన్నారు పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ-సిగరెట్ల వినియోగం జరిగితే అందుకు ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు బాధ్యత వహించాలి.. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లో సబ్జెక్ట్ టీచర్స్, పీఈటీ ఎలా ఉంటారో అలానే సైకాలజిస్ట్ ఉండేలా చూడాలని వ్యవసాయ శాఖ భూసార పరీక్షలు చేపట్టి సకాలంలో రైతులకు వాటి సమాచారం అందజేయాలి.. ఏ భూమిలో ఏ పంట బాగా పండుతుంది అనే విషయం రైతులకు తెలియజేయాలి.. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసేలా అన్నదాతలను ప్రోత్సహించాలి...పంట మార్పిడి, పంటల వైవిధ్యత ప్రయోజనాలను వివరించాల ని యూరియా యాప్‌లో కొంత గందరగోళం ఉన్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. దానిని సులువుగా వినియోగించేలా మార్పులు చేయాలి.. నానో యూరియా ఉపయోగాలను క్షేత్రస్థాయిలో ప్రదర్శన ద్వారా రైతులకు చూపించాలని వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ పరస్పరం సమన్వయంతో ముందుకు సాగాలి. పంటలు వేసే మొదలు పంట ఉత్పత్తుల అమ్మకం వరకు సరైన కార్యాచరణ ప్రణాళిక ఉంటేనే ఇబ్బందులు ఎదురుకావు. ఈ విషయంలో ఈ రెండు శాఖలు పరస్పర సహకారంతో ముందుకుసాగాలి. కలెక్టర్లు తమ తమ జిల్లాల్లో పంటల వైవిధ్యతకు ఉన్న అవకాశాలపై నివేదిక సమర్పించాల ని అన్నారు

# రూ. 1.7 లక్షల విలువైన 24 ఖరీదైన మద్యం బాటిల్ లో పట్టివేత..


**ఇద్దరి అరెస్ట్ .. మరో ఇద్దరిపై కేసు నమోదు.**

ప్రమాద స్థితిలో రోగుల ప్రాణాలకు అత్యవసరంగా అందించే బ్లడ్ ప్లాస్మా ఢిల్లీ టు హైదరాబాద్ సరఫరా చేసే వాహనంలో ఖరీదైన మద్యం బాటిళ్ల లను బ్లడ్ ప్లాస్మా వాహనంలో అక్రమంగా రవాణా చేస్తూ ఎస్ టి ఎఫ్ ఈ టీం లీడర్ అంజిరెడ్డి సిబ్బందికి పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళితే.. చింతల జైపాల్ రెడ్డి బ్లడ్ ప్లాస్మా వాహనాన్ని హైదరాబాద్ ఢిల్లీ టు నడుపుతూ ఉంటాడు. ఢిల్లీలో మద్యం తక్కువ ధరలకు లభిస్తాయని ఆలోచనతో కార్యాలయంలో పనిచేసే పెద్ద ఆఫీసర్లు పలుమార్లు స్త్రశ్రీవఅశ్రీఅజవఅ ఖరీదైన మద్యం బాటిల్లను తీసుకువస్తూ అధికారులకు ఇస్తూ ఉండేవాడు. తను కూడా కొంత కమిషన్ తీసుకునేవాడు. ఈ సమాచారం




అందుకున్న ఎస్టీఎఫ్ ఏ టీం లీడర్ అంజిరెడ్డి తమ సిబ్బంది కలిసి గాగ్లాపూర్ టు నర్సాపూర్ హైవే రోడ్డులో తనిఖీలు నిర్వహించి వాహనాన్ని పట్టుకున్నారు. వాహనంలో 24 గ్లెంలివేట్ మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం వడ్డీల విలువ రూ. 1. 70 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు ఈ కేసులో చింతల జైపాల్ తో పాటు బాలకృష్ణారెడ్డిని అరెస్ట్ చేశారు.ఈ కేసులో విన్నీ కుమార్ కనుగంటి తిరుపతి పై కూడా కేసు నమోదు చేసినట్లు అంజిరెడ్డి తెలిపారు. నిందితులను మద్యం బాటిల్లను కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



మంగళవారం సమయం.12.25గంటకంటే ముందు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ జూట అశీ.1గేట్ అశీ. 5వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడు అని ౧౨.౦౦. ౦వ౩బఅ౧తీఘ౩ఘ౧
వారినుండిఎవం౦యిఘ్రవ రాగా ౧౧ూ .౧౨జ వారు కేసునమోదు .112/2026 చేసి తీఫ్ట్రఎ.583గారు విచారణ చేయగా అట్టి మృతుడు బఅనెఅశీష ఝశ్రీవ 50-55ఎవతీం తనకున్న అనారోగ్యం కారణంగా సహజ మరణము పొంది నట్లు కనిపిస్తున్నది మృతి నీ వద్ద ఆదార్ కార్డు ఉన్నది. gosala.sukumar s/o pedda venkaiah age.50years r/o jampalavaripalem.v.lingasamudram.m. Prakasam dist.ap అని ఉన్నది. బట్టలు. మెరీన్ కలర్ ఫుల్ షర్ట్.ఎశ్రీఘఎ౧ జీన్స్. ఎత్తు.5.5 తెల్లగా ఉన్నాడు కోలా ముఖం. తెల్ల మీసాలు వెంట్రుకలు. Amole onthe chest. గుర్తు పట్టిన యడల 9440083160.8712658581సంప్రదించగలరు

# హోలీ మొహల్లా (హోలీ వేడుకలు) మరియు సిక్కు మత ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు.

04-03-2026న నిర్వహించనున్న హోలీ మొహల్లా మరియు సిక్కుల మతపరమైన ఊరేగింపును పురస్కరించుకుని నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయి. ఈ ఊరేగింపు మధ్యాహ్నం 3:30 గంటలకు సెంట్రల్ గురుద్వారా నుండి ప్రారంభమై శంకర్ షేర్ హోటల్ -- మెహబూబ్ గంజ్ -- ఎస్.ఎ. బజార్ మసీదు -- బర్తన్ బజార్ -- స్వస్తి మిర్చి -- బేగంబజార్ ఛత్రి -- చూడీ బజార్ -- రాణి అవంతి బాయి విగ్రహం -- టక్కర్‌వాడి టి-జంక్షన్ -- గాంధీ విగ్రహం -- పురానాపూల్ ఎక్స్ రోడ్ -- పురానాపూల్ దర్వాజా మీదుగా కిషన్ బాగ్ గురుద్వారా మరియు అత్తాపూర్‌లోని బరంబాలా గురుద్వారా వరకు కొనసాగుతుంది.ఈ నేపథ్యంలో, పైన పేర్కొన్న జంక్షన్లలో ఒక మోస్తరు ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నందున, 04-03-2026 మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 10:30 గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయి.

**ప్రత్యామ్నాయ మార్గాలు / ట్రాఫిక్ మళ్లింపులు:**

అఫ్జల్ గంజ్ నుండి ఎం.జె. మార్కెట్ వైపు వెళ్లే వాహనాలను అఫ్జల్ గంజ్ టి-జంక్షన్ వద్ద సెంట్రల్ లైబ్రరీ వైపు మళ్లించడమైనది.

ఊరేగింపు ఎస్.ఎ. బజార్ మసీదును దాటుతున్న సమయంలో, ఎం.జె. మార్కెట్ నుండి అఫ్జల్ గంజ్ వైపు వెళ్లే వాహనాలను ఎం.జె. మార్కెట్ వద్ద మలకుంట -- అలాస్కా -- ఛత్రి -- ఎం.జె. బ్రిడ్జ్ వైపు మళ్లించడమైనది.ఊరేగింపు ఛత్రిని దాటుతున్న సమయంలో, ఎం.జె. బ్రిడ్జ్ నుండి ఛత్రి వైపు వెళ్లే వాహనాలను ఎం.జె. బ్రిడ్జ్ వద్ద జుమ్మేరాత్ బజార్ / డెంటల్ కాలేజీ వైపు మళ్లించడమైనది.100 ఫీట్ల రోడ్డు, జియాగూడ / కార్వాన్ నుండి పురానాపూల్ దర్వాజా వైపు వచ్చే వాహనాలను పురానాపూల్ ఎక్స్ రోడ్ వద్ద జుమ్మేరాత్ బజార్ -- ఎం.జె. బ్రిడ్జ్ వైపు మళ్లించడమైనది.గాంధీ విగ్రహం నుండి పురానాపూల్ దర్వాజా వైపు వచ్చే వాహనాలను పురానాపూల్ ఎక్స్ రోడ్ వద్ద 100 ఫీట్ల రోడ్డు వైపు మళ్లించడమైనది.ప్రయాణికులు తాజా ట్రాఫిక్ అప్‌డేట్స్ కోసం మా సోషల్ మీడియా వేదికలైన హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఫేస్‌బుక్ పేజీ మరియు ఏన్ఞూ (ట్విట్టర్/శ) ఫాలో అవ్వాలని కోరుతున్నాము. అత్యవసర ప్రయాణ సహాయం కోసం మా ట్రాఫిక్ హెల్ప్‌లైన్ నంబర్ 9010203626 కు కాల్ చేయవచ్చు.నగర పౌరులందరూ పైన పేర్కొన్న ట్రాఫిక్ రద్దీ మరియు మళ్లింపులను గమనించి, తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని మరియు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరడమైనది.

# రాజ్యసభ రేసులో 16 మంది

**పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్**



రాజ్యసభ రేసులో 16 మంది ఉన్నారని రాజ్యసభ సభ్యుల ఎంపిక కోసం ఢిల్లీ పిలుస్తామని అన్నారుఢిల్లీకి పిలుస్తారా? ఫోన్లో చర్చిస్తామా సాయంత్రం నిర్ణయిస్తాం అని లిరాజ్యసభ సభ్యుల గురించి నిన్న 30 నిమిషాల చర్చ జరిగిందని సామాజిక వర్గాల వారిగా 16 మంది పేర్లను ఇచ్చాం అని లిసమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వమని అడుగుతున్నార ని తెలిపారు లిరాష్ట్రం నుండి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా? అనేది నేడు తెలుస్తుంద ని లిజస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానాన్ని అడగడం లేద ని కార్పొరేట్ శక్తులకుబీఆర్ఎస్ రాజ్యసభ అవకాశం ఇచ్చిందని తెలంగాణ కోసం పని చేసిన వాళ్ళలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశం ఇచ్చిందా?మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తాం.అని కార్పొరేషన్ పదవులపైకసరత్తు జరుగుతోంద ని అన్నారు పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి సమాధానం చెప్పారని రాజకీయాల కోసమేపినరయి విజయన్ మాట్లాడుతున్నాడ ని కేరళలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంద ని లినమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పని చేశారని ఆపరేషన్ కగార్ ను మేం వ్యతిరేకించాం అని లిపాకిస్థాన్ తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేద ని వాళ్ల సిద్ధాంతంతో మాకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయని ప్రజల కోసం పోరాడిన వాళ్లపై గౌరవం ఉంటుందని చెప్పారు మేమయినా, మావోయిస్టులు అయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశాం అని లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే ఆహ్వానం పలుకుతాం అని అన్నారు మేం ఎవరిని అడగలేదు. మమ్మల్ని ఎవరిని అడగాల ని కొందరు డీసీసీ అధ్యకులు ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేశారు. 8 చోట్ల ఎమ్మెల్యేలు సహకరించడం లేదని డీసీసీ అధ్యక్షులు ఫిర్యాదు చేశారు.ఈ అంశంపై దృష్టి పెట్టమనిరాహుల్ గాంధీ నన్ను ఆదేశించార ని అన్నారు వెంటనే ఎమ్మెల్యేలతో మాట్లాడానుఅమాయకుడైన రాహుల్ గాంధీని ఆడిపోసుకున్నార ని ప్రధానమంత్రి మోదీ ఎప్స్టిన్ ఫైల్స్ లో అడ్డంగా దొరికిపోయాడు మోదీ వ్యవహారంపై బీజేపీ, ఆరెస్సెస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

# తరుణ్ భాస్కర్ ఆ సీన్‌లో నిజంగానే చెంపదెబ్బ కొట్టారు: ఈషా రెబ్బా



కెరీర్‌లో ఒక్కసారైనా శాంతిలాంటి పాత్ర చేయాలని అనుకునేదాన్నని.. 'ఓం శాంతి శాంతి శాంతిః'తో ఆ కోరిక నెరవేరిందని అంటోంది ఈషా రెబ్బా (జువంప్త్రు =వఎఝ). తరుణ్ భాస్కర్‌తో కలిసి ఆమె నటించిన తాజా చిత్రమిది. ఏఆర్ సజీవ్ దర్శకుడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీ జనవరి 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈషారెబ్బ ఆసక్తికర విషయాలను పంచుకుంది.

## నమ్మకాన్ని ఇచ్చిన కథ..

"ఇటీవల సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చిన మాట నిజమే. కథ, సినిమాలో నా పాత్ర ఫైనల్‌గా ఉంటుందని నమ్మకం కుదిరిన తర్వాతే చేద్దామని అనుకున్నాను. అలా నమ్మకంగా కుదిరిన కథ ఇది. మలయాళ 'జయ జయ జయ జయహే' (శీఎ ంప్త్రుత్అ ంప్త్రుత్అ ంప్త్రుత్అప్త్రఅ అం తీవఝఎవ) నాకు చాలా ఇష్టం. అందులో హీరోయిన్ క్యారెక్టర్ నాకు చాలా నచ్చింది. అందుకే ఒప్పుకొన్నా. మన తెలుగు నేటివిటికి తగ్గట్టు కథలో పాత్రల్లో చాలా మార్పులు చేశారు. ఇందులో ఉండే ఎమోషన్స్ అందరు కూడా కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. సినిమా చూస్తున్నప్పుడు రీమేక్ అనే ఫీలింగ్ రాదు. ఇందులో అన్ని పాత్రలు ప్రేక్షకులను అలరిస్తాయి.

## నిజంగా కొట్టారు..

"ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఎక్కడా మెసేజ్ ఇచ్చినట్లుగా ఉండదు. నేను స్వతహాగా కొంచెం యాక్షన్ ఉన్న సినిమాలని ఇష్టపడతాను. ఇందులో చెంప దెబ్బలు ఉన్నాయి. ఒక దెబ్బ చెంపకి తగిలేలా ఉండాలి. చట్నీ చెంపకి అంటుకునేలా ఒక సీన్ ఉంది. అది రావాలంటే కచ్చితంగా కొట్టాల్సిందే. ఆ రకంగా నిజంగానే గట్టిగా ఒక చెంప దెబ్బ తగిలింది (నవ్వుతూ). ఆ సీన్‌లో నా కళ్ల నుంచి వచ్చిన నీళ్లు నిజమైనవే. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్ ఉంది. అందులో తరుణ్‌కి నాకూ ఇద్దరికీ దెబ్బలు తగిలాయి"

## నాకు ఈజీ.. ఆయనకు కష్టం..

"గోదావరి యాస విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే మా అమ్మగారిది రాజమండ్రి. నేను వేసవి సెలవులకు వెళ్లేదాన్ని. అయితే తరుణ్ గారికి యాస ఒక ఛాలెంజ్. ఆయన చాలా శ్రమించారు. ఎందుకంటే ఇప్పటివరకు తెలంగాణ తప్పితే మరో యాస పాత్రలు చేయలేదు. ఈ సినిమాకు మాత్రం చాలా కష్టపడ్డారు. అవుట్ ఫుట్ చాలా అద్భుతంగా వచ్చింది. తెరపై మీకు ఓంకార్ నాయుడు పాత్ర మాత్రమే కనిపిస్తుంది. ఆయన స్వతహాగా దర్శకుడు. అయితే ఈ సినిమా వరకు మాత్రం ఆయన ఫోకస్ మొత్తం నటనపైనే ఉంది. ఇక దర్శకుడు సజీవ్ ఈ కథకి 100 శాతం న్యాయం చేశారు. ఇక నేను కొత్తగా రెండు కథలు విన్నాను. ఒక తమిళ్ సినిమా జరుగుతోంది"

# రాముడిగా కనిపిస్తాను..: 'వారణాసి'లో తన పాత్ర గురించి చెప్పిన మహేశ్



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'వారణాసి' ఒకటి. ఈ సినిమా అప్‌డేట్స్ ఎప్పుడెప్పుడు వస్తాయా అని అభిమానులతో పాటు సెలబ్రిటీలు కూడా ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ చిత్ర బృందం ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఎన్నో విశేషాలు పంచుకుంది. ఈ సినిమాలో వారి పాత్రల దగ్గర నుంచి కథ ఎలా మొదలైంది వరకూ మహేశ్ బాబు చెప్పిన విశేషాలు మీకోసం..

## మొదట భయపడ్డాను..

15 ఏళ్ల కిత్రమే రాజమౌళి దర్శకత్వంలో చేయాల్సిఉంది. ఇప్పటికి అది కుదిరింది. 'ఆర్‌ఆర్‌ఆర్' పూర్తయిన తర్వాత ఏడాది పాటు దీని స్క్రిప్ట్ గురించి ఆలోచించారు. నన్ను ఆఫీసుకు పిలిచి 'వారణాసి' స్క్రిప్ట్ గురించి చెప్పారు. కథ విని ఆశ్చర్యపోయాను. ఇప్పటివరకూ రాజమౌళి చేసిన అన్ని చిత్రాల కంటే ఇది భిన్నంగా ఉంటుంది. ఇందులో ఎన్నో అంశాలు ఉన్నాయి. యాక్షన్, అడ్వెంచర్, పురాణాలు, టైమ్ ట్రావెల్.. ఇలా ఎన్నో ఉన్నాయి. రాజమౌళి అభిమానిగా ఈ సినిమా కోసం నేనూ ఆసక్తిగా ఉన్నాను. ఇందులో హీరోగా చేయడానికి మొదట్లో భయపడ్డాను. రాజమౌళి కథను వివరించిన విధానం నా భయాన్ని పోగొట్టింది.

## రెండు షాట్ల కోసం ఆరు నెలలు..

'వారణాసి'లో లుక్స్ కోసం ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2024 నుంచి ఈ పనిలోనే ఉన్నాం. గతేడాది జర్మనీ కూడా వెళ్లాం. రాజమౌళి ప్రతి చిన్న విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారు. ఎన్నిసార్లు అయినా రిహార్సల్స్ చేస్తారు. నేను ఇందులో రాముడి పాత్ర పోషించాను. రాముడు అంటేనే హుందాతనం.. ఆయనకు ప్రత్యేకమైన భంగిమ ఉంటుంది. నిలబడే విధానం దగ్గర నుంచి పాత్రలో నటించడం వరకూ ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2,3 నెలలు దానికోసమే కష్టపడ్డాం. రాజమౌళి నేను పరిగెత్తే విధానాన్ని కూడా మార్చారు. దానికోసం 6 నెలలు శిక్షణ తీసుకున్నాను. సినిమాలో రెండు షాట్ల కోసం ఇదంతా చేశాం. ఆయనకు సినిమాపై ఉన్న శ్రద్ధ ఎలాంటిదో చెప్పడానికి ఈ ఒక్క విషయం చాలు. ఎన్నో వర్క్‌షాప్‌లు నిర్వహించారు. యూరోపియన్ శిల్పాలు పరిశీలించారు.

## విలన్‌ల పాత్రలు ఇష్టమన్నారు

రాజమౌళి నాకు స్క్రిప్ట్ వివరించిన తర్వాత ఆయనకు నేను ఒక మెసేజ్ పెట్టా. 'మీ దర్శకత్వంలో చేయడం చాలా ఆనందంగా ఉంది. మీరు కథ వివరించిన విధానానికి ఆశ్చర్యపోయాను' అని పంపా. ఆ మెసేజ్‌కు రాజమౌళి ఇచ్చిన రిప్లై తెలుసా.. 'నాకు నా సినిమాల్లో విలన్‌లు అంటే చాలా ఇష్టం. ఆ పాత్రలను ప్రేమిస్తున్నాను' అని పంపారు. 'నాకు కూడా ప్రతినాయకులంటే ఇష్టమే' అని నేను కూడా సరదాగా రిప్లై పెట్టాను. ఈ సినిమా భారీస్థాయిలో విడుదలవుతుంది. ఆయన ఎప్పుడూ సాంకేతిక అంశాలను నటీనటులకు వివరించరు. ఆ కష్టమంతా తనే చూసుకుంటారు. మేం ఒక్కసారి కూడా కనీసం మానిటర్ చూడలేదు. షాట్ పూర్తవగానే మరో సన్నివేశంలోకి వెళ్లేవాళ్లం.

# అందుకే సినిమాల అడ్వాన్స్ తిరిగి ఇచ్చేశా..: రానా

'బాహుబలి'లో భల్లాల దేవ పాత్రలో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు టాలీవుడ్ నటుడు రానా దగ్గుబాటి . ఈ చిత్రం కోసం శారీరకంగా ఎంత కష్టపడ్డారన్నది అందరికీ తెలిసిందే. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాల గురించి తాజాగా మరో ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. అన్నింటి కన్నా ఆరోగ్యం ముఖ్యమని పేర్కొన్నారు."నాకు ఆరోగ్య సమస్య ఉందని తెలిసినప్పుడు షాకయ్యా. సర్జరీ కోసం యూఎస్ వెళ్లా. కుటుంబాన్ని విడిచి కొన్ని రోజులు ఉన్నాను. నేను ఒంటరిగా ఉండటం జీవితంలో అదే తొలిసారి. నేనెవరు? అన్న ప్రశ్నకు ఆ సమయంలోనే సమాధానం దొరికింది. అప్పటినుంచి జీవితాన్ని కొత్తగా చూస్తున్నా. హెల్త్ ప్రాబ్లమ్ గురించి తెలిశాక.. అప్పటికే అంగీకరించిన కొన్ని ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చింది. వాటిలో రెజ్లర్ స్టోరీ కూడా ఉంది. శారీరాకృతిలో మార్పు రావడం వల్ల ఆయా కథలకు నేను సరిపోనని అర్థమైంది. అందుకే.. తీసుకున్న అడ్వాన్స్‌ను నిర్మాతలకు తిరిగి ఇచ్చేశా. యూఎస్ నుంచి భారత్‌కు వచ్చేటప్పుడు ఓ ఇమిగ్రేషన్ అధికారి నన్ను గుర్తుపట్టి 'కింగ్ భల్లాల దేవ' అని అనడం మళ్లీ 'బాహుబలి' రోజులను గుర్తుచేసింది" అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

## వరుణ్‌తేజ్‌లో నేను!: రానా

"నా స్నేహితుడు, నటుడు వరుణ్‌తేజ్ ఓరోజు నన్ను పరామర్శించేందుకు వచ్చాడు. అతడు కూడా నాలాగే ఎత్తుగా, ఫిట్‌గా ఉంటాడు. ఆరోజు నన్ను నేను అతడిలో చూసుకున్నా. నేను చేయాల్సిన సినిమాలను వరుణ్‌కు ఇచ్చేద్దామా? అని కూడా అనిపించింది" అని పేర్కొన్నారు. తనకు కిడ్నీలు పాడయ్యాయని రానా గతంలో తెలిపిన విషయం తెలిసిందే. ఆయన కుడి కన్నుకూ శస్త్ర చికిత్స జరిగింది. సోలో హీరోగా రానా సినిమా వచ్చి చాలా కాలమైంది. 'వేట్టయాన్'లో రజనీకాంత్‌తో కలిసి నటించిన ఆయన.. 'స్పై', 'మిరాయ్', 'కాంత', 'పరాశక్తి'లో అతిథి పాత్రలు పోషించారు. నిర్మాతగా బిజీ అయ్యారు. 'హను-మాన్' మూవీ సీక్వెల్ 'జై హనుమాన్'లో రానా కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.



# నేనే అందరినీ ఏడిపిస్తా.. నాలో మరో కోణాన్ని చూస్తారు: లయ

ఇంటర్నెట్‌డెస్క్: 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' ఎంటర్‌టైనర్ అయినా కథలో ఓ ఆసక్తికర మలుపుతో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయని అంటున్నారు లయ. శివాజీతో కలిసి ఆమె నటించిన చిత్రమిది. సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. ఈటీవీ విన్‌తో కలిసి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి విడుదల చేస్తున్నారు. 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా లయ పంచుకున్న ఆసక్తికర విశేషాలివే..!

## హీరోను డామినేట్ చేసే పాత్ర..

"శివాజీగారితో కలిసి నటించి 20ఏళ్లు అవుతోంది. ఈ సినిమా గురించి అడగగానే ఫ్యామిలీ డ్రామా అనుకున్నాను. కానీ, ఓ ఎంటర్‌టైనర్. అన్ని వయసుల వారికి నచ్చుతుంది. ఇందులో ఓ ఆసక్తికర ట్విస్ట్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇప్పటి వరకు నన్ను నేను ఇలాంటి పాత్రలో చూసుకోలేదు. మంగపతిలాంటి పవర్‌ఫుల్ పాత్ర చేసిన హీరోను డామినేట్ చేసే పాత్ర నాది. నేను, శివాజీ కలిసి నటించిన సన్నివేశాలు చక్కటి వినోదాన్ని పంచుతాయి. ఓటీటీ నుంచి థియేటర్‌లో విడుదలవడం ఎంతో ఆనందంగా ఉంది"

## అందరినీ ఏడిపిస్తా..

"సినిమా అంటే శివాజీకి ప్యాషన్. సినిమాను అన్ని రకాలుగా ప్రేమిస్తుంటారు. ఇక దర్శకుడు సుధీర్ శ్రీరామ్ స్టోరీ ఎంత బాగా రాసుకున్నాడో. అంత క్లారిటీగా తీర్చిదిద్దాడు. ఏ పాత్రకు ఎంత నటన కావాలో అంతా మా నుంచి రాబట్టాడు. మంచి ప్రతిభ గల దర్శకుడు. లయ అంటే ఎమోషనల్ పాత్రలే చేస్తుందనే గుర్తింపు ఉండేది. కానీ, ఈ సినిమాలో అందరినీ ఏడిపిస్తా. తన భర్త, ఫ్యామిలీ గురించి ఆలోచించే స్వార్థపరురాలి పాత్ర"

## నాలో మరో కోణాన్ని చూస్తారు..

"అన్నిసార్లు ప్రధాన పాత్రలు వస్తాయనుకోలేం. కానీ కథ, నా పాత్ర నచ్చితే చిన్నపాత్రలైనా చేస్తాను. కథను మలుపు తిప్పే శక్తిమంతమైన క్యారెక్టర్స్ చేయాలని ఉంది. నేను చూడటానికి సాఫ్ట్‌గా ఉన్నా ఏదైనా చెప్పాలంటే బలంగా చెబుతా. 'వదల' అనే సినిమాలో జగపతిబాబుతో నటిస్తున్నాను. ఇందులో నాలో మరో కోణాన్ని చూస్తారు. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. డిఫరెంట్ జోనర్‌లో ప్రయత్నిస్తున్నాను. శ్రీకాంత్‌తో కూడా ఓ సినిమా చేస్తున్నాను. నాగేశ్వరరెడ్డి దర్శకుడు" అని విశేషాలను లయ పంచుకున్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,మార్చి,04,2026

# ఒంటిమిట్ట కోదండ రామాలయం మూసివేత



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 3:**
శ్రీ ఒంటిమిట్ట కోదండరామ స్వామి దేవాలయం చంద్రగ్రహణం కారణంగా మంగళవారం మూసివేశారు. ఆలయ టి టి డి ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ సమక్షంలో ఉదయం 9 గంటలకు గర్భాలయం అంతరాలయం ఆలయ ప్రధాన గోపురం ద్వారాలు మూసివేశారు.
చంద్రగ్రహణం కారణంగా పౌర్ణమి కల్యాణం కూడా నిర్వహించలేదు. తిరిగి రాత్రి 7 గంటలకు ఆలయం శుద్ధి అనంతరం భక్తులకు స్వామి దర్శనానికి అనుమతించారు.

## బత్తుల బలరామకృష్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గంధం మల్లయ్య



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మార్చి 3;**
రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే (జనసేన) బత్తుల బలరామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ... బత్తుల బలరామకృష్ణ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మల్లయ్య అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి ని పరామర్శించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.



**కుందుర్పి మర్చి 3,జనసముద్రం న్యూస్:**
కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుఉన్నహనుమంతరాయ చౌదరి అనారోగ్యంతో అనంతపురంలోని సవేరా హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం ఆసుపత్రికి చేరుకుని ఆయనను పరామర్శించారు.
ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్న హనుమంతరాయ చోదరి ఆరోగ్య పరిస్థితిపై ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వైద్యులను, ఆయన కుమారుడు మారుతీ చౌదరిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.
పెద్దాయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై హనుమంతరాయ గారికి మద్దతు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే బత్తుల జన్మదిన వేడుకలు



**తూర్పుగోదావరి / సీతానగరం / మార్చి 3 / జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలంలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ జన్మదిన వేడుకలు మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.
ఈసందర్భంగా సీతానగరం మండలం పిఎసిఎస్ చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ కేకు కటింగ్ ను స్థానిక బస్టాండ్ సెంటర్ నందు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో వలవల రాజా, బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, గెద్దాడ త్రిమూర్తులు, మద్దాల యేసు పాదం, కవల సురేష్, ముత్యాల మహేష్, కె. సత్యనారాయణ, పి. శివ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భార్యను, అత్తను నరికి చంపిన భర్త



**తూర్పుగోదావరి / సీతానగరం /మార్చి 3 / జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామంలో కుటుంబ ప్రాణాలను బలితీసుకున్నాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను, అడ్డువచ్చిన అత్తను ఓ భర్త కత్తితో నరికి అతికిరాతంగా హత్య చేశాడు. నిందితుడు సోడదాసి పండు (అలియాస్ సీతారామరాజు) భార్య లత, అత్త లక్ష్మి లో మధ్య మనస్పర్థల కారణంగా భార్యాభర్తలు విడివిడిగా క్రితం కోటి కేశవరంలో ఉన్న లత, ఇటీవల బొబ్బిల్లంకలోని తల్లి వద్దకు వచ్చింది. గత రాత్రి నిందితుడు పండు పథకం ప్రకారం దాడి చేసి, ఇద్దరినీ కత్తితో నరికి చంపాడు. తీవ్ర రక్తస్రావంతో తల్లీకూతుళ్లు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు.
సమాచారం అందుకున్న సీతానగరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి రామ్ కుమార్ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు మైలవరం ఫిట్ జోన్ జిమ్ క్రీడాకారునిలు.



**మైలవరం మార్చి 3: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు మైలవరం ఫిట్ జోన్ జిమ్ క్రీడాకారినులు, ఎం మ్ శ్రీలక్ష్మి (69 కేజీల విభాగం), ఆశ్రితకీర్తి (ఎన్టీఆర్ జిల్లి.ల్లా పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ వరి మల్లేశ్వరరావు మరియు పవర్ లిఫ్టింగ్ ప్రెసిడెంట్ బుడిపుటి వెంకట్రావు. మరియు జిమ్ క్రీడాకారులు.
ఈ నెల 08- 03-2026 చండీఘర్ రాష్ట్రంలో జరిగే సర్వీస్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు, విజయవాడ లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి ఎంపికైన శ్రీ లక్ష్మి గారు జాతీయస్థాయిలో చండీగర్లో జరిగే పోటీలకు వెళ్తున్న క్రమంలో వారికి సన్మానం చేయడం జరిగింది.
మరియు డిసెంబర్ లో గుడివాడలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మెడల్ సాధించి,ఈ నెల సబ్ జూనియర్ విభాగంలో కర్ణాటక రాష్ట్రంలో బెంగుళూరులోని జరిగే సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీలకు వెళుతున్న ఆశ్రితా కీర్తి ని కూడా అభినందించి సన్మానం చేయడం జరిగింది,
ఈ క్రీడాకారిణులను ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంటా వెంకటేశ్వర్లు , మరియు , సెక్రటరీ సకల సూర్యనారాయ , ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ వైస్ చైర్మన్ నాగు బండి విశ్వేశ్వరరావు, కోచ్ వెంకట్రావుని క్రీడాకరుణులను అభినందించారు.

## పెద్దపాలెం వద్ద రోడ్డు ప్రమాదం ఉపాధి హామీ పథకం ఇంజనీర్ దుర్మరణం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 03 మార్చ్ :-**
అన్నమయ్య జిల్లా, మొలకలచెరువు లోని పెద్దపాలెం వద్ద సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగి, ఉపాధి హామి పథకంలో ఇంజనీర్ గా పని చేస్తున్న శ్రీనివాసులు దుర్మరణం చెందాడు. ములకళచెరువులో విధులు మిగించుకొని బైకులో మదనపల్లికి వస్తుండగా, పెద్దపాలెం సమీపంలో ఉన్న బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం జరిగి శ్రీనివాసులు అక్కడికక్కడే దుర్మరణం చెందాడని స్థానికులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మొలకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## విగ్రహాన్ని తొలగించిన నిందితులు కనరాన్ని ఆచూకీ.





**-4 ఏళ్ళు గడిచిన ఈ ఘటనలను ఛేదించిన పోలీసులు.**
**- మూడుసార్లు చోరీ జరగగా ఒక్కసారి విగ్రహాలు రికవరీ.**

**కుందుర్పి మర్చి 3,జనసముద్రం న్యూస్:**
గరుకుమంతుని విగ్రహాన్ని తొలగించిన నిందితులను పలు ఏళ్లు గడిచిన ఇంతవరకు ఆచూకీ జాడ కనబడలేదు. దీంతో ఈ ఘటనలో వీడని మిస్టరీగా నెలకొంది. ఈ ఘటన పైన మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రమైన స్థానిక లక్ష్మి వెంకటేశ్వర స్వామి అత్యంత ఘన చరిత్ర కలిగిన పురాతన దేవాలయం వెలిసింది. ఈ దేవాలయం ఎదురుగా గరుకుమంతుడి ఉప దేవాలయం వెలిసింది. విగ్రహం ప్రతిష్టించిన రాతి మూలరాట్ విగ్రహాన్ని గుర్తుతెలియని నిందితులు తొలగించారు. అయితే ఈ విగ్రహాన్ని నిందితులు రాత్రి వేళల్లో వెంకటేశ్వర దేవాలయంలో ప్రధాన గుమ్మం వద్ద విడిచి వెళ్లారు. ఈ ఘటన అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించిన విషయం పాఠకులకు విధితమే. గుప్తనిధుల వేటగాళ్లు గరుకుమంతుడి విగ్రహం తొలగించాలని అప్పట్లో ప్రజలు భావించారు. ఈ విషయాన్ని ధర్మకర్త, అర్చకుడు, పోలీసులు దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే మూడుసార్లు ఆలయాలలో చోరీ జరగగా తొలిసారి విగ్రహాలు మాత్రమే రికవరీ చేశారు. అంతకు మునుపు ఆ గ్రామ ప్రధాన రహదారిలో పక్కనే ఉన్న2010 లో స్థానిక రామస్వామి దేవాలయంలో అత్యంత విలువైన అపార ఘన చరిత్ర కలిగిన భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి రెండు మూడంగుల ఎత్తు గల పంచలోహ విగ్రహాలను చోరీ అయినా విషయం పాఠకులకు తెలిసిందే. అయితే ఈ విగ్రహాలు చోరి జరిగి 12 ఏళ్ళు గడిచిన ఇంతవరకు రికవరీ అయిన దాఖాలు లేకపోవడం దురదృష్టకరంగా ఉంది. కాగా 1964 లో పురాతన రామస్వామి దేవాలయంలో సీత సమేత. రామ లక్ష్మణుడుల పంచలోహ విగ్రహాలు చోరీ అయినవి. ఈ విగ్రహాలను కర్ణాటక రాష్ట్రంలోని హరిహర పట్టణానికి అప్పటిలో జీవులు తరలించగా, వారు అక్కడ ఈ విగ్రహాలను హరిహరంలో దేవాలయంలో ప్రతిష్టించాలని వారు తస్మా రించారు. అప్పటి స్వాతంత్ర్య సమరయోధుడు ఇండియా ఈడిగ, ఓబయ్య చోరువతో ఈ విగ్రహాలు విషయంలో జీను నెంబరును గుర్తించినారు. కుందుర్పి హరి హర గ్రామాల వారు ఇరువురు
ఈ విగ్రహాలు మావి అని న్యాయస్థానంలో ఆశ్రయించగా, ఈ విగ్రహాలను కుందుర్పి గ్రామానికి చెందిన వారవని విగ్రహాలు పీటలు ఆధారాలను గుర్తించి నిద్దరించగా ఆనాడు విగ్రహాలను దేవాలయంలో లభ్యం. అయ్యేలా చేరి ఉన్నాయి. లేని పక్షంలో విలువైన విగ్రహాలు తిరిగి దొరికేవి కావు ప్రజలు తెలిపారు. హనుమంతుని విగ్రహం పెలికింపు పై వెంటనే అప్పటి కళ్యాణదుర్గం దుర్గం రూరల్ సీఐ, శివశంకర్ నాయక్, కుందుర్పి అప్పటి మహిళ ఎస్సై ఆశా బేగం ఇరువురు సంఘటన స్థలాన్ని నిశితంగా పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో పోలీస్ దర్యాప్తులో నిందితులు ఇంతటి వారైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ఘటన జరిగి నాలుగేళ్ల గడిచి వెళ్లిన పోలీసులు చేదించకపోగా వీడని మిస్టరీగా మిగిలిపోయింది. ఈ దేవాలయములను సీసీ కెమెరాలను పాలకుల అమర్చడంలో నిర్లక్ష్యం వ్యవహరించాలని బాధ్యత ఉండాలని, స్థానిక ఎస్సై ఆశా బేగం తెలిపారు. ఇకనైనా భవిష్యత్తులో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భద్రత దృష్ట్యా చోరీలు జరగకుండా నివారణకు ముందస్తుగా సీసీ కెమెరాలను అమర్చేల చర్యలు తీసుకోవాలని ధర్మకర్తకు మహిళ ఎస్సై సూచించారు. ఇప్పటికైనా దేవాలయం పాలకులు, గ్రామ పెద్దలు అర్చకుడు మరోసారి దేవాలయంలో చోరీ జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రతిష్టాత్మకంగా ఏపీఎల్ 2026 సీజన్ -5 నిర్వహణకు ఏర్పాట్లు







- **ఏసీఏ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో జరిగిన ఏపీఎల్ ఫ్రాంచైజీస్ ఓనర్స్ మీట్**
- **మీడియా సమావేశంలో ఏపీఎల్ 2026 సీజన్ -5 వివరాలు వెల్లడి**
- **ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం**
- **సమావేశంలో పాల్గొన్న ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు**
- **ఏప్రిల్ 25వ తేదీ జరగనున్న ఏపీఎల్ సీజన్ -5 ఆక్షన్**
- **జూన్ 3 నుంచి 28వ తేది వరకు జరగనున్న ఏపీఎల్ సీజన్ -5 మ్యాచ్‌లు**
- **విశాఖతో పాటుగా మంగళగిరి, కడప స్టేడియాలలో ఏపీఎల్ మ్యాచ్‌లు**
- **మంగళగిరి క్రికెట్ స్టేడియంలో జూన్ 3వ తేదీ ఏపీఎల్ సీజన్ -5 ప్రారంభోత్సవ వేడుకలు**

**విజయవాడ : జనసముద్రం ప్రతినిధి సురేష్**
ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ -5 ను ఘనంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఎల్ జనరల్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగా రావు తెలిపారు.
విజయవాడపటమటలోనిఆంధ్రక్రికెటర్అసోసియేషన్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఏపీఎల్ ఫ్రాంచైజీ ఓనర్స్ మీట్‌ను మంగళవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా సీజన్‌లో పాల్గొననున్న 7 జట్ల ఓనర్స్ హాజరై ఏపీఎల్ సీజన్-5 నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఏపీఎల్ ఫ్రాంచైజీస్ ఓనర్స్ మీట్ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఏపీఎల్ జనరల్ కౌన్సిల్ ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగరావు మాట్లాడుతూ....గత సీజన్ కంటే భిన్నంగా , ఘనంగా ఏపీఎల్ సీజన్-5 ఉంటుందన్నారు. సీజన్ విజయవంతంకు క్రీడాకారులు ఎంత ముఖ్యమో జట్ల యజమానులు కూడా అంతే ముఖ్యమని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ భావిస్తోందన్నారు.
గత సీజన్ వరకు మ్యాచ్‌లు విశాఖపట్నంకు మాత్రమే పరిమితం కాగా, ఈ సీజన్‌లో విశాఖతో పాటుగా మంగళగిరి, కడప స్టేడియాలలో సైతం మ్యాచ్‌లు జరుగుతాయన్నారు.
ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఏపీఎల్ సీజన్-5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు సహకరించిన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సీజన్-5లో మ్యాచ్‌లు జరిగేందుకు వీలుగా రూ.35 కోట్లతో మంగళగిరి స్టేడియాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. మ్యాచులు జరిగే ప్రతి స్టేడియంలోనూ వేలాది మంది కూర్చుని మ్యాచ్‌లను చూసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గత సీజన్‌లో ఏపీఎల్ సాంగ్‌కు విశేష ఆదరణ లభించిందని, ఏపిఎల్ అంటే ప్రతి ఒక్కరికీ తెలిసే వీలు కలిగిందన్నారు. గ్రామీణ స్థాయిలో కూడా క్రికెట్ క్రీడాకారులకు దోహద పడేలా ఈ ఏడాది సీజన్ ఉండబోతోందని తెలిపారు. తద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లో క్రికెట్ బలపడటానికి ఏపీఎల్ దోహదపడుతుందన్నారు.. క్రీడాకారులకు మేలు జరిగేలా క్రీడాకారుల ఆక్షన్ అమౌంట్‌ను కూడా రూ.45 లక్షల నుంచి 55 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. గత సారి కంటే ముందుగానే ఈ దఫా సీజన్ ప్రారంభం అవుతుందని, సీజన్-5 మ్యాచ్‌లు జూన్‌లో ఉంటాయన్నారు.
ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) మాట్లాడుతూ...ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) 2026 సీజన్ ఏ విధంగా విజయవంతంగా నిర్వహించాలననే దానిపై సమావేశం జరిగిందన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తరపున ఏపీఎల్ ప్రభావం ఈసారి రాష్ట్రవ్యాప్తంగా ఉండేలా ఏర్పాట్లు చేసామని తెలిపారు.
గతసారి విశాఖపట్నంకి ఏపీఎల్ పరిమితమైందనీ, ఈసారి ఆ విధంగా కాకుండా విశాఖపట్నం తో పాటుగా రాజధాని అమరావతి ప్రాంతమైన మంగళగిరి, కడప స్టేడియం లలో మ్యాచ్‌లు జరుగుతాయని వివరించారు.
రానున్న కాలంలో ఏపీఎల్ ప్రధాన కార్యాలయం మంగళగిరి క్రికెట్ స్టేడియం కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఏపీఎల్ సీజన్ మ్యాచ్‌ల నిర్వహణకు మంగళగిరి స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామనీ, రెండు నెలల వ్యవధిలో స్టేడియంను అభివృద్ధి చేస్తామన్నారు. కడప స్టేడియంలో సైతం చిన్నచిన్న పనులు పూర్తిచేసి ఈ సీజన్ ఏపీఎల్ మ్యాచులు అక్కడ జరిగేలా చూస్తామన్నారు.
రూరల్ క్రికెట్ అనే నినాదంతో పనిచేస్తున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు చేయూతనిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు వెళుతుందని తెలిపారు. ఆ క్రమంలో కాకినాడ, భీమవరం , అనంతపురం లలో కూడా క్రికెట్ ప్రాక్టీస్ మ్యాచ్లు జరిగేలా స్టేడియాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగళూరు తరహాలో విజయవాడ మూలపాడు స్టేడియంను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈసారి ఏపీఎల్ సీజన్ ప్రిపరేషన్ మ్యాచ్లను సైతం అన్ని ప్రాంతాలలో జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.
అన్ని నియోజకవర్గాలలోనూ క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేలా ఏసీఏ కార్యాచరణ
రూపొందించిందన్నారు. అందుకు నాందిగా జరుగుతున్న ఏపీఎల్ సీజన్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఏపీఎల్ పై మీడియా అవగాహన కల్పిస్తే గ్రామీణ పేద క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంగళగిరి, కడపలలో కూడా జోనల్ మ్యాచ్‌లు కూడా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.
ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సానా సతీష్ బాబు మాట్లాడుతూ...ఏపీఎల్ సీజన్ నిర్వహణ గురించి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం 7 టీంల యజమానులతో జరిగిందని తెలిపారు. ఏపీఎల్ సీజన్ విశాఖ, మంగళగిరి, కడప స్టేడియాలలో జరుగుతుందన్నారు. సీజన్లో పాల్గొనే క్రీడాకారుల ఆక్షన్ ఏప్రిల్ 25న ఉంటుందన్నారు. జూన్ 3వ తేదీ సీజనతొలిమ్యాచ్ మంగళగిరిలో జరుగుతుందన్నారు.
జూన్ 28న విశాఖపట్నంలో ఫైనల్ మ్యాచ్ ఉంటుందన్నారు. ఈసారి డొమెస్టిక్ జిల్లా మ్యాచులను రెండు నెలలు ముందుగానే నిర్వహిస్తున్నామన్నారు.
క్రీడాకారుల ఆక్షన్ ఏప్రియల్ 25న ఉంటుందని తెలిపారు. ప్రతిభను క్రీడాకారుల ను ఎంపిక చేసి ఏపీఎల్ నిర్వహిస్తామని, ఈసారి ఏపీఎల్ లో ఐపీఎల్ మ్యాచ్లలో ఆడిన నితీష్ రెడ్డి వంటి వారు కూడా ఓ జట్టులో ఆడతారని తెలిపారు. ఏపీఎల్ పూర్తయ్యే వరకు ప్రతి జట్టుకు రిటైర్డ్ పోలీస్ అధికారిని ఎతిక్ ఆఫీసర్గా పెడుతున్నామన్నారు.
ఈ విలేకరుల సమావేశంలో .... భీమవరం బుల్స్ టీం ఓనర్ కె. శివనాద్, ఐసిఏ సభ్యులు వైయస్ రంగనాథ్, ఏసీ ఏ కౌన్సిలర్ విష్ణు దంత్ , తుంగభద్ర వారియర్స్, క్యాపిటల్ అమరావతి రాయల్స్, భీమవరం బుల్స్ , విజయవాడ సన్ షైనర్స్, కాకినాడ కింగ్స్, సింహాద్రి వైజాగ్ లయన్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ యజమానులు , ప్రతినిధులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా భ్రమరాంబ సాహిత మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలు.





**కొల్చారం, మార్చి03( జన సముద్రం న్యూస్) :-**
లక్ష పుష్పాలతో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించినపైతర గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సహిత సన్నిధిలో మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద స్వామి ఆదేశానుసారంగా లక్ష పుష్పార్చన ఘనంగా మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో
నిర్వహించబడింది పాలాభిషేకం శివ కళ్యాణం మొదలైనకార్యక్రమంలో జరిగినవి
ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి సర్పంచ్ రవితేజ రెడ్డి మురళి గౌడ్ మల్లేశం సాయిలు బోయిని నరసింహులు రాజు శివకుమార్ గోవింద్ గారి ఫ్యామిలీ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# మహిళ మెడలోని బంగారు గొలుసులు, ఇళ్ళల్లో దొంగతనం చేస్తున్న మాజీ సాఫ్ట్వేర్ ఉద్యోగి అరెస్ట్





**జనసముద్రం న్యూస్, 3 మార్చి :-**
మదనపల్లిలో ఒంటరిగున్న మహిళల మెడలో బంగారు గొలుసులు, తాళంవేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడే ఎంటెక్ చదివిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ దొంగావతారం ఎత్తాడు. చివరకు పోలీసులకు చిక్కి అరెస్ట్ అయ్యాడు. అన్నమయ్య జిల్లా ఎస్పి ధీరజ్ కునిబిల్లి మంగళవారం స్థానిక డిఎస్పీ ఆఫీసులో తెలిపిన వివరాలు ఈశ్వరమ్మకాలనీలో ఉండే కొరకూటి రాజేష్(35), మదనపల్లిలో మూడు బారి దొంగతనాలు చేశాడన్నారు. నిందితున్ని పట్టుకుని రూ.40లక్షల బంగారు, వెండి సీజ్ చేసి అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు.
ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, సీఐ రాజారెడ్డి, ఎస్సై రహీముల్లా సిబ్బంది పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు శుభవార్త మార్చి 1 నుండి సంక్షేమ పథకాలు పునరుద్ధరణ

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 03**
చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను 2026 మార్చి 1 నుండి పునరుద్ధరించింది. ఈ నిర్ణయంతో పల్నాడు జిల్లాలో నమోదైన 1,16,927 మంది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది.
పునరుద్ధరించిన పథకాల్లో వివాహ కానుక, ప్రసూతి ప్రయోజనం, సహజ మరణ ఉపశమనం మరియు అంత్యక్రియల ఖర్చు సహాయం ఉన్నాయి.
**ప్రసూతి సాయం:** కార్మికుని భార్య లేదా ఇద్దరు కుమార్తెల ప్రసవ సమయంలో రూ.20,000 చొప్పున అందిస్తారు. ప్రసవం అయిన ఆరు నెలల లోపు



దరఖాస్తు చేసుకోవాలి.
**వివాహ కానుక:** కార్మికుని కుమార్తె లేదా మహిళా కార్మికురాలు వివాహం చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ సహాయం అందిస్తారు.
పెళ్లి అయిన ఆరు నెలల లోపు మ్యారేజ్ సర్టిఫికెట్తో దరఖాస్తు చేసుకోవాలి.
**సహజ మరణ ఉపశమనం:** సహజ మరణం పొందిన కార్మికుని కుటుంబానికి రూ.60,000 అందిస్తారు. మరణించిన ఒక సంవత్సరం లోపు దరఖాస్తు చేసుకోవాలి.
**అంత్యక్రియల సహాయం:** మృతి చెందిన కార్మికుని కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.20,000 అందిస్తారు.
18 నుండి 60 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న నమోదిత భవన నిర్మాణ కార్మికులు ఈ పథకాలకు అర్హులు. మరింత సమాచారం కోసం సమీపంలోని కార్మిక శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సహాయ కమిషనర్ ఆఫ్ లేబర్ షేక్ మహబూబ్ సుభాని తెలిపారు.

# యాంత్రీకరణ జోడిస్తినే వ్యవసాయం లాభసాటి..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 03**



యాంత్రీకరణ జోడిస్తినే వ్యవసాయం లాభసాటిగా మారుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు.
స్థానిక క్యాంపుకార్యాలయంలోనియోజకవర్గ స్థాయి వ్యవసాయ శాఖాధికారులతో మంగళవారం సమీక్షించారు.
ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులను అవగాహన పరిచి, ప్రకృతి వ్యవసాయం వైపు మరలించాలని కోరారు. అలానే సబ్సిడిపై వచ్చే వ్యవసాయ పనిముట్లు, బ్యాటరీ పవర్ స్ప్రెయర్లు, టార్పాలిన్ పట్టలు వంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందించాలని సూచించారు. పంట మార్పిడి విధానం, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన పరచాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయాశాఖ ఏడీ జగదీశ్వర రెడ్డి, మాచర్ల ఏవో పాప కుమారి, రెంటచింతల ఏవో లక్ష్మారెడ్డి, వెల్దుర్తి బాలజీ గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే సత్తా లేక అరెస్టు లా - సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యం

**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**
విజయవాడ దర్నా చౌక్ లో సమస్య ల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్న అంగన్వాడీ నాయకులను సోమవారం అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ. మంగళవారం అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ సిఐటియు గన్నవరం ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చింతపల్లి పాపారావు భవనం నుండి వందలాది మంది అంగన్వాడీ లు ప్రదర్శన గా బయలుదేరి గాంధీ చౌక్ మీదగా వెంకటేశ్వర థియేటర్ వరకు వెళ్లి అక్కడ నుండి తిరిగి పాత స్టేట్ బ్యాంకు నుండి చింతపల్లి పాపారావు భవనం నకు చేరింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షు రాలు ఎ కనకదుర్గ అధ్యక్షతన జరిగిన సభలో వెంకటేశ్వరరావు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అంగన్వాడీ లకు ఇచ్చిన హామీ మేరకు సమస్య లు పరిష్కారం చేయాలని కోరడమే నేరమా అని అన్నారు.
గత ప్రభుత్వ కాలంలో 42 రోజులు జరిగిన సమ్మె నేపథ్యంలో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ప్రతి శాసనసభ్యుడు అంగన్వాడీ సమస్య లు న్యాయమైనవని, మేము అధికారం లోకి రాగానే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి టిడిపి




ఎన్నికల మేనీఫెస్టో లో చేర్చి అంగన్వాడీ ల ఓట్లతో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అంగన్వాడీ లను మోసం చేయడమే కాకుండా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 7వేల వేతనాన్ని 11,500 లకు పెంచారని కూటమి ఎమ్మెల్యే లు తప్పుడు ప్రకటనతో ప్రజలను ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా లేక, కనీసం పోరాటం చేస్తున్న యూనియన్ లతో చర్చించే దానికి కూడా సాహసం చేయలేని కూటమి ప్రభుత్వం అర్ధరాత్రి అధికారులను రాయబారం పంపిన మీరు అర్ధాంతరంగా అరెస్టులు పర్వం కొన సాగించారని అన్నారు. సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేయవలసిన ప్రభుత్వం కుట్రపూరితమైన ఆలోచన లతో బాధితులైన అంగన్వాడీ మహిళలను, రాష్ట్ర ప్రజలను మోసం చేసే విదంగా తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని విమర్శ చేశారు. ఏది ఏమైనా సమస్య పరిష్కారం అయ్యేంత వరకుఈపోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.
ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా క్లస్టర్ కార్యదర్శి బేత శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్, సిఐటియు గన్నవరం మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి,
రైతు సంఘం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు అంగన్వాడీ లకు సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడారు.
ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరావు, అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకులు ఎం శాంతి, ఎం రమాదేవి, ఎ నాగలక్ష్మి, పుష్ప, రమాదేవి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# మల్లూరమ్మ తల్లి జాతర మహోత్సవంకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి ఆహ్వానం..



**రాయచోటి జనసముద్రం న్యూస్ మర్చి 3**
రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం,కొత్తపల్లి గ్రామంలో రేపటి నుండి జరుగుతున్న మల్లూరమ్మ తిరుణాల మహోత్సవానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యుల హాజరు కావాలని మండల టిడిపి నాయకులు మరియు ఆలయ ధర్మకర్తలు ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అన్నమయ్య జిల్లాలోని అమ్మవారి జాతరలలో మల్లూరమ్మ తల్లి జాతరకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు.ఈ జాతరకు వచ్చేటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతి ఏర్పాట్లు చేయాలని కమిటీ నిర్వాహకులకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీసులు పట్టిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు...

# ముఖ్యమంత్రి రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాల పంపిణీ : విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు







**జనసముద్రం ప్రతినిధి సురేష్ గన్నవరం**
విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏపీ రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం తన ప్రచారం కోసం రైతుల పాస్ పుస్తకాలపై తన ఫోటోను ముద్రించుకున్నారని, అది ఆయన చేసిన పెద్ద తప్పని మండిపడ్డారు. 19 మంది ముఖ్యమంత్రులు, చివరకు బ్రిటీష్ కాలంలో భూ హక్కుల కోసం కృషి చేసిన థామస్ మన్రో లాంటి వారికి కూడా రాని ఇటువంటి దిక్కుమాలిన ఆలోచన జగన్ రెడ్డికి వచ్చిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ తప్పును సరిదిద్దుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం మేరకు తిరిగి ప్రభుత్వ రాజముద్ర మరియు వెనుక భాగంలో తెలుగు తల్లి చిత్రంతో కూడిన గౌరవప్రదమైన పాస్ పుస్తకాలను అందిస్తోందని తెలిపారు. పి.నైనవరం గ్రామంలో మొత్తం 467 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రస్తుతానికి 455 మందికి భూ సరిహద్దుల మ్యాప్లతో కూడిన కొత్త పుస్తకాలు పంపిణీ చేశామని అన్నారు. మిగిలిన రైతులకు కూడా రీ-సర్వే పూర్తి చేసి త్వరలోనే అందిస్తామన్నారు. విజయవాడ రూరల్ పరిధిలోని 9 గ్రామాల కోసం రామవరప్పాడు లో సర్కిల్ కార్యాలయం కోసం ఒక ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డీసీపీ, ఎంఆర్ఓలను కోరానని, స్థలం గుర్తింపు కాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. నియోజకవర్గం లోని 9 గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి వీటిని విజయవాడ నగరపాలక సంస్థ లో విలీనం చేయడం ఒక్కటే మార్గమని, ఆ దిశగా కచ్చితంగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు.
నైనవరంలో కృష్ణ యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన 10 ఎకరాల భూమి కేటాయింపుపై ఉన్న అడ్డంకులను తొలగించాలని ఎంఆర్ఓను ఆదేశించారు. భూమి అప్పగించగానే ఇక్కడ పీజీ సెంటర్ ప్రారంభించడానికి కృష్ణా యూనివర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని పీహెచ్సీ సెంటర్లలో బ్లడ్ టెస్టులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, పి. నైనవరం గ్రామ టిడిపి అధ్యక్షులు బెజవాడ రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జి గుజ్జర్లపూడి బాబురావు, యూనిట్ ఇంచార్జి షేక్ నబి, టిడిపి నాయకులు సాతులూరి కోటేశ్వరరావు, దావు హనుమంతరావు, బోనిగే వెంకటేశ్వరరావు, చప్పిడి రమేష్, నాగరాజు, పట్టపు వెంకటేశ్వరరావు, పోకల చిన్నబాబు, మొతుకూరి వీరయ్య మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి.

**రెడ్డిగూడెం మార్చి 3: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**



రంగుల పండుగ హోలీ సందర్భంగా అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ హోలీ మీ జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం మరియు సంతోషాలను నింపాలని.. ఆకాంక్షిస్తున్నాము. ప్రేమ, స్నేహం మరియు సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ
ప్రజలందరికీ హ్యాపీ హోలీ.. పైడిమర్ల.కిరణ్ కుమార్ రెడ్డి ఎన్టీఆర్ జిల్లా,తెలుగు యువత ఉపాధ్యక్షులు..



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 03**

# గుంటలు పడ్డ రోడ్డుకు మోక్షం ..!

నియోజకవర్గ పరిధిలో గుంటలు పడి అధ్వానంగా మారినరోడ్లకుకూటమిప్రభుత్వంలోమోక్షంలభించనున్నది. రోడ్ల ఆధునీకరణకు ప్రభుత్వం రూ. 3 కోట్లు మంజూరు చేసింది. రెంటచింతల మండల పరిధిలోని పాలువాయి, తుమ్మకోట, పశర్లపాడు రోడ్లుకు రూ. 2.90 కోట్లు, అలానే మాచర్ల మండలం అనుపు రోడ్డు రూ. 10 లక్షలు నిధులను ఖర్చు చేయనున్నారు. త్వరలో టెండర్లను పూర్తి చేసి, పనులు ప్రారంభిస్తామని మంగళవారం శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# ఘనంగా లీలావతిలో స్కూల్లో హోలీ వేడుకలు.

**మైలవరం మార్చి 3: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**



మైలవరం మండలం మైలవరం లోని స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు వసంతకాలంలో ఉత్సాహభరితమైన వాతావరణంలో మనుషులు ఇంద్రధనస్సులోనే రంగులు వలె ఆనందంగా జీవించాలని ఈ రంగుల పండగ హోలీ స్తుతిస్తూ అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ వెల్లడించారు ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులను ధరించి ఒకరుకొకరు రకరకాల పాటలను నృత్యాలను చేశారు ఈ కార్యక్రమంలో సమస్త కార్యదర్శి జంజనం రాధా కుమారి ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.



**మైలవరం మార్చి 3: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
మైలవరం మండలం మైలవరం చెందిన అబ్దుల్ మానెన్ 29 అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు కారులో చెన్నై వెళ్తుండగా మంగళవారం ఉదయం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జిపై నెల్లూరు వైపు వెళ్తున్న కర్రల లారీని వెనకనుంచి కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. దీంతో కుటుంబ సభ్యులు చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు.

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం హోలీ సందర్భంగా ప్రత్యేక అన్నదానం

## నిత్య అన్నదాతలు ప్రత్యేక అన్నదానం

**రైల్వే కోడూరు**
**జనసముద్రం న్యూస్ మార్చ్ 03**




ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంపెద్దఓరంపాడుగ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ఆశ్రమంలో మొదటగా మొదటి పేరుగా నిత్య అన్నదాతలుగా లిఖింపబడిన నిత్య అన్నదాతలు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం 03.03.2026 హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేకమైన స్పెషల్ భోజనాలతో మధ్యాహ్నం మరియు రాత్రి రెండు ప్రత్యేక స్పెషల్ అద్భుత అన్నదానం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజింగ్ మేనేజర్ ముంతాజ్ బీబీ చాన్ ఒక ప్రకటనలో తెలిపారు

# అంగన్వాడీ ల అరెస్టును ఖండిస్తూ సిఐటియు నిరసన



**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
అంగన్వాడీ కార్మికుల అక్రమ అరెస్టును ఖండిస్తూ సీఐటీయు బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ జంక్షన్ లో సంఘీభావ నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరిన అంగన్వాడీ లను కూటమి ప్రభుత్వం అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అని ఆరోపించారు.
విజయవాడ ధర్నా చౌక్లో నిరసన తెలిపిన అంగన్వాడీ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, సత్తెనపల్లి, పెదవేగి తదితర ప్రాంతాలకు తరలించి ఇబ్బందులకు గురిచేశారని దీనిని సిఐటియు గా ఖండిస్తున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బేత శ్రీనివాసరావు, జిల్లా బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షుడు రాజనాల సురేష్, మండల వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి అబ్దుల్ బారి, టౌన్ బిల్డింగ్ అధ్యక్షుడు వడ్డీ గిరిధర్, గౌరవ అధ్యక్షుడు చింత సూరిబాబు, ఎలక్ట్రీషియన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్పిలో హరి హరేశ్వర ఆలయం అనవాళ్ళును గుర్తింపు..

**కుందుర్పి, మార్చి, 3,జన సముద్రం న్యూస్ :**





మండల కేంద్రమైన కుందుర్పిలో వెలసిన అతి ప్రాచీన శివాలయం, చాకలి వారి గుడిని, శ్రీ హరి హరేశ్వర స్వామి ఆలయముగా ఆనవాళ్లు ఉన్నట్టు ఏపీ ఉమ్మడి రాజధాని హైదరాబాద్ వాసి, అగమన శాస్త్ర వేత్త ,వేద పండితులు సందీప్ శర్మ పేర్కొన్నారు, సోమవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక బిఎస్ఎన్ఎల్, టవర్ ప్రక్కన వెలసిన శివాలయం లేదా చాకల వారి గుడిని కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి మఠం పీఠాధిపతి, శ్రీ భారతీయ తీర్థ స్వామి వారి ఆదేశాల మేరకు ఈ పరమ పవిత్రమైన ఆలయంలో నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శృంగేరి భారతీయ తీర్థ స్వామి ఆదేశాల మేరకే ఈ ఆలయంలో శివుడు ,మహా విష్ణువు కలిసి ఉన్నట్టు హరి హరేశ్వర విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తామని వివరించారు. మండలంలోని తూముకుంట గ్రామంలో వెలిసిన అతి ప్రాచీన హరిహర ఆలయం చాలా అద్భుతంగా వెలిసిన విషయం విదితమే. ఈ క్రమంలోని తూమకుంట తరహాలోనే కుందుర్పి గ్రామంలో హరిహరేశ్వర స్వామి ఆలయం వెలిసినట్టు ఆనవాళ్లు నేటికి వున్నట్లు సందీప్ శర్మ పరిశీలనలోను గుర్తించామన్నారు. అనంతరం సందీప్ శర్మ పండితుడికి గ్రామస్తులు పూలమాలవేసి దుశాలువ కప్పి ఘనంగా సత్కరించారు. స్థానిక ఆలయ ధర్మకర్త ,ఏ, సత్యనారాయణశాస్త్రి. గ్రామం నడిబొడ్డులో వెలిసిన శ్రీ పేట చెన్నకేశవ ఆలయం, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ముఖద్వారం అత్యంత సుందరంగా నిర్మించారని, కోటలో వెలిసిన వీరభద్ర లక్ష్మీ నరసింహ ఆలయాలు, అలనాడు నిర్మించిన రని గుర్తుచేశారు. జైనుల పరిపాలన కాలంలో నిర్మించిన గుమ్మటం శివాలయం ఇండో ఇండియన్ తరహాలో ఆలయాలు సుందరంగా నిర్మించినారు. నేటికీ ఆ అన్నవాళ్లు ప్రత్యక్షంగా కనబడు తున్నాయని వేదపండితుడికి దృష్టికి నిశితంగా వివరించారు. అలనాటి పాలకులు ఎలుబడిలో కుందుర్పిలో పురాతన ఆలయాలు అనేక వందల సంఖ్యలో వెలసాయని, అపార ఘన చరిత్ర కలదని, జిల్లాలోనే కుందుర్పి గ్రామం దేవాలయాలుకు పుట్టినిల్లుగా వెరిజల్లిందని, జిల్లా పురావస్తు ప్రదర్శనశాల ఏడి అధికారి, రజిత గుర్తించారని వివరించారు. ఈ ఆలయంలో సందర్శించిన వారిలో ఆయనతోపాటు ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి కుందుర్పి,గ్రామస్తులు శేషాద్రి గంగాధర ,మనోజ్, శ్రీనివాసులు, ప్రసాదు, కృష్ణ, వన్నూరు స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

# దుష్ట శక్తులను నివారించే కరిబసవేశ్వర స్వామి

- ఆపదలో ఉన్న భక్తులకు తక్షణమే నాగసర్పంలో ప్రత్యక్షమవుత.
- 101 నిమ్మకాయల హారంతో మొక్కుబడులు తీర్చుకున్న భక్తులు.
- ఘనంగా స్వామి వారికి పుష్పాలంకరణ.
- భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠతో భజనలు చేపట్టారు.





**కుందుర్పి మర్చి 3,జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పి లో అజ్జయ్య స్వామికి పౌర్ణమి రోజున విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివారికి రకరకాల పూలమాలలు వేసి వారి భక్తి భావాన్ని చాటుకున్నారు. మరియు పూజారి తిప్పే స్వామి ఉదయం నుంచి రాత్రి11:00 గంటల వరకు కఠిన ఉపవాస దీక్షలో ఉంటూ స్వామివారికి నైవేద్యం, పాయాసం, పాలు, ఐదు రకాల పండ్లు, తో అభిషేకం చేసి స్వామివారికి పూజలు నిర్వహిస్తారు. తరువాత భక్తులకు మంగళ హారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భక్తులు కోరిన కోరికల పట్ల స్వామివారు అనుగ్రహించి దుష్ట శక్తులు గాని, అనారోగ్య కారణంగా బాధపడుతున్న వారిని ఒక్క నిమ్మకాయ, పత్రి, తో నయమవుతుందని భక్తులలో గట్టి నమ్మకం. ఈ కార్యక్రమంలో భక్తులకు పంచామృతం, తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేపట్టారు.

# ఘనంగా నీలకంఠరావుపేట ఉరుసు మహోత్సవాలు

**రామాపురం, జనసముద్రం న్యూస్ మార్చ్ 03**






మండలంలో ప్రఖ్యాతిగాంచిన నీలకంఠరావుపేట ఉరుసు మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.

ఉదయం ప్రాంతంలో స్వామివారికి గంధం సమర్పించారు శ్రీ సద్గురు హజరత్ దర్బార్ అలీ షావలీ హరామతుల్లా బాబా జ్ఞాపకార్థం శేషులు శ్రీ కీర్తిశేషులు దర్గా స్వామివారి శిశువులు సోమవారం రాత్రి గంధం మంగళవారం ఉరుసు. బుధవారం చదివింపులు జరుపుకున్నారు. భక్తులు శ్రీ జలీల్ మస్తాన్వలి ఉర్సు మోస్తవాల్లో హత్య వైభవంగా జరుగుతున్నాయి గ్రంథం మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు కాకుండా ఇతర మండలాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి జెండా మెరవాణి జరుగుతుంది ఈ రోజు రాత్రి బెంగళూరు చెందిన వారు గొప్ప కావాలి నిర్వహిస్తారు రేపు ఉదయం తహలీల్ మహా ప్రసాదం ఇవ్వబడతారని ఆలయ కమిటీ సభ్యులు సత్యమయ్య. స్వామీజీ శంకరయ్య. స్వామీజీలు తెలిపారు .ఇప్పటికి ఉరుసు ప్రాంగణంలో భక్తులు విశేషణ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# అద్దలూరు సుబ్బరామిరెడ్డి వర్ణాంతి సందర్భంగా టీడీపీ నాయకులు అనాథ పిల్లలకు భోజనం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 3**

కీ.శే. అద్దలూరు సుబ్బరామిరెడ్డి వర్ణాంతి సందర్భంగా .ఎ.బాలక్రిష్ణారెడ్డి, .ఎ.హరికృష్ణరెడ్డి, . జడ్పిటిసి ఎ.ముద్దుకృష్ణారెడ్డి మంగళవారం మా అమ్మ ఒడి అనాథశ్రమ పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ గొప్ప సేవా కార్యక్రమానికి రెవెన్యూ సేవా సంస్థ, మా అమ్మ ఒడి ప్రతినిధులు తాము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.సుబ్బరామిరెడ్డి వర్ణాంతి రోజున ఈ మహానుభావులు అనాథ పిల్లలను గుర్తుచేసుకుని, వారి ఆనందానికి భోజనం, పండ్లు, సరుపటా బట్టలు ప్రసాదించారు. మా అమ్మ ఒడి అనాథశ్రమంలో 48 మంది పిల్లలు ఈ సౌజన్యానికి మొత్తం సంతోషంగా మెరిసిపోయారు. జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ , "మానవసేవే మాధవసేవ" అనే సుబ్బరామిరెడ్డి ఆదర్శాన్ని అనుసరిస్తూ, ఈ సేవలు చేస్తామని చెప్పారు. పిల్లలతో మాట్లాడి, వారి భవిష్యత్తుకు ఆశీర్వాదాలు చేశారు.రెవెన్యూ సేవా సంస్థ ప్రతినిధి మా అమ్మ ఒడి తరపున ఈ నాయకులకు, వారి సన్నిహితులకు, బంధువులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు. "ఇలాంటి సేవలు మా శ్రమకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయి. అందరూ మా అమ్మ ఒడి గురించి తెలుసుకుని, సహాయం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానికంగా మానవతా సేవలకు కొత్త ఉద్దీపన ఏర్పడింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి బొబ్బిలి రాయుడు సాలాబాదు బుజ్జి భాష మహీం భాష బాలకృష్ణ టిడిపి నాయకులు పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ షర్మిల రెడ్డితో భేటీ అయిన దర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి.




**దర్శి మార్చి 3 జన సముద్రం :**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం భాగంగా వికారాబాద్ లో జరిగిన శిక్షణ కార్యక్రమంలో లోక్సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ వైయస్ షర్మిల రెడ్డి పాల్గొని పార్టీ సంస్థ గత బలోపేతం గ్రామస్థాయి నుంచి నిర్మాణాత్మక మార్పులు మరియు భవిష్యత్ రాజకీయాల దేశ పై నాయకులకు మార్గ నిర్దేశానం చేశారు. అదే సమయంలో రాష్ట్ర చైర్మన్ దర్శి నియోజకవర్గం సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు మరి ముఖ్యంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్లో కార్మికులను ఉద్యోగాల నుంచి తొలగించడానికి పార్లమెంటులో బలంగా వినిపించాలని అలాగే శ్రీ సిటీలో మహిళ కార్మికుల అదృశ్యాల గురించి రాష్ట్రంలో దిగ్వర్కింగ్ పరిస్థితిని వాళ్లకి బిజెపి ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానే కనీసం ఇన్సూరెన్స్ కల్పించకపోవడాన్ని రెండు రోజుల క్రితం కాకినాడ జిల్లా వేట్లపాలెంలో పరిశ్రమలో ఫైర్ యాక్సిడెంట్ వాళ్ళ చనిపోయిన వాళ్ళ గురించి ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దర్శి నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి దొనకొండని అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాల గురించి మరియు తాగునీరు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను రాహుల్ గాంధీకి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య: జాల సుకుమారి





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3**

అంగన్వాడి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు జాల సుకుమారి పేర్కొన్నారు రెండవ తేదీన జిల్లా లనుండి విజయవాడకు ధర్నాకు పిలుపునిచ్చారు విజయవాడలో ధర్నా నిర్వహించిన అంగన్వాడి జిల్లా నాయకులను అరెస్టు చేయడం చాలా బాధాకరమని ఆరెస్టులకు నిరసనగా లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ఆఫీసు వద్ద అంగన్వాడి టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున చేరుకుని శాంతియుతంగా ధర్నా నిర్వహించారు జాల సుకుమారి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అయంలో

సమ్మెలు,ధర్నాలు మేము చేస్తున్నపుడు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రస్తుత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీని ని ఇప్పుడు రెండు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ హామీని నెరవేర్చలేదని ఆమె ఏద్దేవా చేశారు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆమె కోరారు ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు పెరిగిన ధరలతో కుటుంబాన్ని నెట్టుకు రావడం చాలా కష్టంగా ఉందని వాపోయారు ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని మాకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలిపారు లేనిపక్షంలో మా నిరసనను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు కార్యదర్శులు ఓబులమ్మ, ప్రభావతి, సెక్టర్ నాయకులు శిరీష, నాగమణి, రుక్మిణి గంగమ్మ,ప్రసన్న, శ్రీవాణి, అనిష, శారదా మూడు మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు

# ఏరులై పారుతున్న మద్యం లోబో దిబోమంటున్నా మహిళలు

- మామూళ్ల మత్తులో అధికారులు
- రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా
- రాష్ట్రవ్యాప్తంగా గ్రీవెన్స్ డే సోమవారం సమాధానం చెప్పే నాధుడే కరువైన కార్యాలయం ఎక్సైజ్ స్టేషన్ /సీ.ఐ కార్యాలయం
- ఎన్నో వీడియోలు సాక్షదారాలు మీడియా చేతుల్లో





**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మార్చ్ 03**


ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పేరు గొప్ప ఊరు దిబ్బ ఒక సర్కిల్ పరిధి ఒకరు ఎక్సైజ్ సీఐ మరియు వారి బృందం పేరుకు గొప్ప కోడూరు నియోజకవర్గంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయం మరియు ప్రోహిబిషన్/ఎక్సైజ్ స్టేషన్ పేరు చూస్తే నియోజకవర్గ వ్యాప్తంగా సర్కిల్ పరిధిలోని ఒక ప్రత్యేక గుర్తింపు కలిగిన పేరు అక్కడికి వెళ్లి చూస్తే కార్యాలయం పనివేళలో మూత ఎంతో ప్రాయాసపడి సమస్యలతో అక్కడికి చేరుకున్న ప్రజలకు కార్యాలయ పని వేళలో కార్యాలయం వాకిళ్లు మూసివేయడం గేట్లు మూసివేయడం సిబ్బంది ఎవ్వరు కనిపించకపోవడం దాదాపు నాలుగు గంటలు వేసి ఉన్న ప్రజలు వీడియో రికార్డ్ చేసి పత్రికారంగానికి ప్రత్యేకంగా తెలిపారు. సంబంధిత ఉన్నత అధికారులు ఇకనైనా గుర్తించి పనిచేయవలసిన వేళలో కార్యాలయం సమస్యలతో వెళ్లిన ప్రజలకు సమాధానం చెప్పే ప్రభుత్వ ఉద్యోగులు అక్కడ ఉండాలని పల్లెల్లో మద్యపానం నిషేధించాలని పల్లెల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయం కొనసాగుతుంటే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ కళ్ళు తెరవాలని నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతోమంది మద్యానికి బానిసై ప్రతి పల్లెలో మద్యం అందుబాటులో ఉండటం వలన ఎంతో మంది మహిళల జీవితాలు అంధకారంలోకి వెళుతున్నాయని మహిళల

జీవితాలను బాగు చేయుటకు మహిళా సిఐ రైల్వే కోడూరు వారు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని సంబంధిత జిల్లా అధికారులు ఉన్నత రాష్ట్రస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని పత్రికారంగాన్ని కోరి తెలిపిన ప్రజలు.

# నేడు శ్రీవారి క్షేత్రంలో భక్తులకు అన్ని సేవలు యధావిధిగా లభించును.



ఉదయం ఆలయం మూసివేత.




రాత్రి ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తున్న ఆలయ సిబ్బంది.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 3 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా అధికారులు మంగళవారం ఉదయం 6:20 గంటలకు మూసివేశారు .

అర్చకులు గర్భాలయానికి తాళాలు వేశారు. నాలుగు రాజ గోపురాల ద్వారాలు మూసివేశారు. తిరిగి రాత్రి 7: 30 గంటలకు ఆలయాన్ని తెరచి సంప్రోక్షణ ప్రాతఃకాలార్చన నిర్వహించారు. నేడు అనగా బుధవారం అన్ని సేవలు యధావిధిగా భక్తులకు కల్పిస్తామని ఆలయం ఈవో యర్రం శెట్టి. భద్రాజి తెలిపారు.

# పైతరలో రథోత్సవం ఊరేగింపు

- రమణీయంగా సాగిన మల్లికార్జున స్వామి రథోత్సవం..
- యేల్లు గారి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు బంతిపూలతో విశేషంగా అలంకరణ...



**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఎర్ర, పురుషోత్తం మార్చ్03 ( జన సముద్రం న్యూస్):-**

శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లోభాగంగా మంగళవారం తెల్లవారు జామున పైతర గ్రామంలో రథోత్సవం ఊరేగింపు రమణీయంగా సాగింది. రథోత్సవం అలంకరణ గ్రామానికి చెందిన ఎల్లుగారి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు బంతిపూలతో విశేషంగా అలంకరణ చేశారు.

అనంతరంపల్లకిపైఊరేగింపుగాఆలయ ఆవరణలోని స్వామి వార్లను రథంపై కొలువుదీర్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణత్రిపాఠీ ఆచార్య, రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాదవానంధ సరస్వతి స్వామి పర్యవేక్షణలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథం వద్ద టెంకాయలు, గుమ్మడి కాయలు కొట్టిన తరువాత సాంప్రదాయ బద్ధంగా రథోత్సవానికి నైవేద్యం సమర్పించి, రథాన్ని ముందుకు లాగారు. రథంపై మల్లికార్జున స్వామి వార్లను విహరించగా భక్తులు దర్శించుకొని పెద్ద ఎత్తున గోవింద నామస్మరణలు చేస్తూ గ్రామాస్తులు నీళ్ల సాకలు పెడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. డప్పుచప్పుళ్ల నడుమ,శివసత్తుల పూనకాలతో మారు మోగింది.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ భానుప్రకాష్ రెడ్డి, కోశాధికారి కుమ్మరి శివకుమార్, సభ్యులు మాడబోయిన మల్లేశం, శేఖర్, లక్ష్మీనారాయణ, భూమయ్య, అంతయ్య, రాజు, నర్సింలు, కార్తీక్ రాజు, సాయిలు, సంతు, మల్లేశం గ్రామాస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**ఏలూరు జిల్లా జనసముద్రంన్యూస్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ 02/03/2026**

జీలుగుమిల్లిమండలం వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని అర్హులైన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం పంపిణీ చేశారు.వంకవారిగూడెం పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు, భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందన్నారు.

రైతు భూమి అతని ఆస్తి మాత్రమే కాకుండా కుటుంబానికి భవిష్యత్తు భరోసా అని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల రైతులకు రుణాలు, పథకాలు, సబ్సిడీలు పొందడంలో







ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

భూ రికార్డుల శుద్ధి, పారదర్శకత మరియు రైతుల హక్కుల పరిరక్షణలో ఈ పాస్ పుస్తకాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. రైతుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఈకార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమను రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, కోల మధు, నాలి శ్రీనివాస్, మద్దాల నారాయణ, దేవుడు శ్రీనివాస్, ఎడ్లపల్లి శేషగిరిరావు, తమ్మన సాంబశివరావు, స్థానిక సర్పంచ్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, రి-సర్వే డిటి పెద్దిరాజు, అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతుల హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలకు స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# వెల్దండ మండలంలో రోడ్డు ప్రమాదం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన గోలి శ్రీనివాస్ రెడ్డి

**జనసముద్రంన్యూస్, మార్చు 03**

వెల్దండ మండలం పరిధిలోని ఎన్నమ్స్ హాస్పిటల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒంటి గుండు తండాకు చెందిన వంకడావత్ గణేష్ మృతి చెందారు.సోమవారం ఉదయం తన స్వగ్రామానికి వస్తుండగా డీసీఎం వాహనం ఆయన బైక్‌ను ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

ఈ విషాద ఘటనపై సమాచారం అందుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా ఆయన రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు నాగులు నాయక్ రూ.3,000





అందజేశారు.మొత్తంగా రూ.8,000 ఆర్థిక సాయం కుటుంబానికి అందించడం జరిగింది.లి

బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, పిల్లల చదువుల విషయంలో ఎలాంటి అవసరం వచ్చినా తాను సహాయం చేస్తానని గోలి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, గాన్ గట్టు తండా గ్రామ సర్పంచ్ లచ్చిరాం నాయక్, నారాయణపూర్ మాజీ సర్పంచ్ అంజి నాయక్, వార్డు సభ్యుడు ఆనంద్ తదితరులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి.

**-జీతాలు పెంచమంటే అంగన్వాడీ మహిళలను పోలీసు స్టేషన్ లో నిర్బంధించడమేన మహిళ సాధికారిత.**

**జనసముద్రంన్యూస్,, మార్చి 03, జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జి**

జగ్గయ్యపేట: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీలకు జీతాలు పెంచమంటే రాష్ట్ర ప్రభుత్వం కర్కశంగా నిర్బంధించి అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాము,షేక్, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా మాట్లాడుతూ అంగన్వాడీ లకు జీతాలు పెంచమంటే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులో చేయడం అత్యంత దుర్మార్గమని, తక్షణమే అరెస్టు చేసిన అంగన్వాడీ కార్యకర్తలను నాయకులను విడుదల చేయాలని, అంగన్వాడీల న్యాయమైన





కోరికలో భాగంగా జీతాల పెంపు రాష్ట్ర ప్రభుత్వం విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు నిరసన తెలియజేయడం జరిగింది. అంగన్వాడీలను నిర్బంధించడం అత్యంత పాసవిక చర్యని మహిళా సాధికారత అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం అంగన్వాడి మహిళలను పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సాధికారత ఎలా అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పెరిగిన ధరలు, పెరుగుతున్న ఖర్చులు, ఇంటి అద్దెలు, కరెంటు చార్జీలు, పిల్లల స్కూల్ ఫీజులు, నిత్యవసర వస్తువుల పెరుగుదల రీత్యా 9 సంవత్సరాల నుంచి ఎలాంటి జీతాలు పెంచకుండా వెట్టి చాకిరి చేస్తున్న అంగన్వాడీలకు తక్షణమే జీతాలు పెంచాలని లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే.రవి కుమార్, కే.వెంకటేశ్వర్లు,రామ్ ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట కృష్ణ, కె.వి.పి.ఎస్ నాయకులు జె వెంకట్రావు, వి వి రాంప్రసాద్, కే వెంకటేశ్వరరావు, కె.రత్నాబాబు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అల్లాబీ, టి.మధుకుమారి, సువర్చుల, లక్ష్మి, నాగమణి, లీలామణి, లీలావతి, విజయలక్ష్మి, లక్ష్మీకాంతం, లతా, ఉదయశ్రీ, కళావతి, ఖజాబీ,హసీనా, అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి లక్ష్మీ సుజాత పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు

**జనసముద్రంన్యూస్, మార్చి 03, జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జి,**

జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తూ ఈరోజు పదవీ విరమణ పొందినశ్రీమతి లక్ష్మీ సుజాత గౌరవార్థం నిర్వహించిన కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వారి సతీమణి శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు

.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోదరులు శ్రీరాం చిన్న జయరాముడు (జయ), వారి సతీమణి రత్న కూడా హాజరై ప్రిన్సిపల్ సుజాత ని శాలువాతో సత్కరించి, ఆమె సేవలను కొనియాడారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ**

విద్యార్థినుల భవిష్యత్తు నిర్మాణంలో గురుకుల పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా సుజాత తమ పదవీకాలంలో పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసి, అనేక బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మంచి మార్గదర్శకత్వం అందించి ఆదర్శ ప్రిన్సిపల్‌గా నిలిచారని ప్రశంసించారు.







ఇటీవల ఆమెకు లభించిన "ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు" ఆమె సేవలకు నిదర్శనమని పేర్కొంటూ, ఇది జగ్గయ్యపేటకు గర్వకారణమని అభినందించారు. ఆమె భవిష్యత్ జీవితం ఆరోగ్యంతో, ఆనందంతో నిండాలని ఆకాంక్షించారు

# గుంటలు పడ్డ రోడ్లకు కూటమి ప్రభుత్వం లో మోక్షం ..!

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మార్చి 3:**

పల్నాడు జిల్లా మాచర్లనియోజకవర్గ పరిధిలో గుంటలు పడి అధ్వానంగా మారిన రోడ్లకు కూటమి ప్రభుత్వంలో మోక్షం లభించనున్నది. రోడ్ల ఆధునీకరణకు ప్రభుత్వం రూ. 3 కోట్లు మంజురు చేసింది. రెంటచింతల మండల పరిధిలోని పాలువాయి, తుమృకోట, పశర్లపాడు రోడ్లుకు రూ. 2.90 కోట్లు, అలానే మాచర్ల మండలం అనుపు రోడ్డు రూ. 10 లక్షలు నిధులను ఖర్చు చేయనున్నారు. త్వరలో టెండర్లను పూర్తి చేసి, పనులు ప్రారంభిస్తామని మంగళవారం శాసనసభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.



# భద్రాచలం ఎల్ఐసి శాఖలో భారీ కుంభకోణం

**- బ్రతికుండగానే చంపేశారు.**
**- రూ. 1.52 కోట్లు స్వాహా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రంన్యూస్,మార్చి 3:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎల్ఐసి శాఖలో భారీ కుంభకోణం కలకలం రేపుతోంది. బ్రతికుండగానే చనిపోయినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, ఇద్దరు ఏజెంట్లు 1.52 కోట్ల భీమా సొమ్ము కాజేశారు. బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదుతో ఈ ఉదంతం వెలుగు చూసింది. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరగడంపై పలు విమర్శలు ఉన్నాయి. నిధుల్లో చెల్లింపునకు ముందు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరపకపోవడంతో, వారి అండదండలతోనే ఇదంతా జరుగుతుందని, పలువురు అంటున్నారు.

ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.





భద్రాచలం ఎల్ఐసి ఆఫీస్





పాల్వంచలో ఓ టీ స్టాల్ లో ప్రజలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

# ఎమ్మెల్యే 'టీ' ముచ్చట్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనసముద్రంన్యూస్, మార్చి 3:**

ఎమ్మెల్యే టీ ముచ్చట్లు పాల్వంచ లో మంగళవారం ఓ టీ స్టాల్ వద్ద కనిపించిన దృశ్యం ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. అతను ఒక సాధారణ వ్యక్తి కాదు, కొత్తగూడెం నియోజకవర్గానికి ఎమ్మెల్యే, సీపీఐ పార్టీకి రాష్ట్ర కార్యదర్శి అయి ఉండి కూడా ఎంతో సాదాసీదాగా ప్రజలతో మమేకమై, స్థానిక సమస్యలు తెలుసుకోవడంతో పాటు, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ తనకు తానే సాటి అనిపించుకుంటున్నారు. చూసేవారికి ఓ సాధారణ వ్యక్తి లాగా ఉండే ఆ వ్యక్తి టీ స్టాల్ వద్ద టీ తాగుతూ ప్రజలతో మమేకమై ఉన్న తీరు పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయిన వ్యక్తి తన అనుచరులతో ఏ ఫైవ్ స్టార్ హోటల్లోనో, ఏసీ గదుల్లోనో కనబడుతూ ఉంటారు. అలాంటిది ఈ రోజుల్లో ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయి, ఇలా ఉండటం చాలా అరుదని , గతంలో ఇల్లందు ఎమ్మెల్యేగా ఐదుసార్లు గెలిచి ఎంతో సాదాసీదాగా గడిపిన వ్యక్తిగా గుమ్మడి నరసయ్యకే దక్కిందని, ప్రస్తుతం అది ఒక ఎమ్మెల్యేగా , రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కూనంనేని సాంబశివరావు కే తక్కుతుందని జనం ముచ్చటించుకుంటున్నారు. ఈ 'టీ' ముచ్చట్లు కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, సిపిఐ సీనియర్ నాయకులు ముత్యాల విశ్వనాధం, కొత్తగూడెం నగరపాలక సంస్థ నూతన మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు, సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ పాల్గొన్న- ఎమ్మెల్యే చిర్రి

**జీలుగుమిల్లి, జనసముద్రంన్యూస్,ఫిబ్రవరి 03 :**

జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని అర్హులైన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం పంపిణీ చేశారు.

వంకవారిగూడెం పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,**

ప్రతి రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు, భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందన్నారు.

రైతు భూమి అతని ఆస్తి మాత్రమే కాకుండా కుటుంబానికి భవిష్యత్తు భరోసా అని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల రైతులకు రుణాలు, పథకాలు, సబ్సిడీలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

భూ రికార్డుల శుద్ధి, పారదర్శకత మరియు రైతుల హక్కుల పరిరక్షణలో ఈ పాస్ పుస్తకాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. రైతుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమను రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, కోల మధు, నాలి శ్రీనివాస్, మద్దాల నారాయణ, దేవుడు శ్రీనివాస్, ఎడ్లపల్లి శేషగిరిరావు, తమ్మన సాంబశివరావు, స్థానిక సర్పంచ్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, రి-సర్వే డిటి పెద్దిరాజు, అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతుల హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలకు స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# హోలీ పర్వదినాన భీమ్ భరత్‌కు శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ అభినందనలు



**శంకర్ పల్లి,(జనసముద్రంన్యూస్, మార్చ్03)**

చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్ కు హోలీ పండుగ సందర్భంగా శంకర్ పల్లి కాంగ్రెస్ నాయకులు ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోలీ సమైక్యత, స్నేహబాంధవ్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా శంకర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, శంకర్ పల్లి మండల్ సేవాదళ్ అధ్యక్షులు ఎండి నసరుద్దీన్, ఉపాధ్యక్షులు డి. పెంట రెడ్డి, చెందిప్ప గ్రామ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ భరత్, సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ మాదోలా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, హోలీ పండుగ సామరస్యానికి చిహ్నమని ప్రజల మధ్య స్నేహభావం పెంపొందించేదిగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల ఆశలు, అభిలాషలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి భీమ్ భరత్ నాయకత్వం మరింత బలమవుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని పండుగ వాతావరణంలో ఆనందంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రంగుల సందడి నడుమ జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram